నవతెలంగాణ
మహబూబ్‌నగర్
బుధవారం | జనవరి 03, 2024 | www.navatelangana.com

నేటి నుంచి కళాశాలలో మధ్యాహ్నం భోజనం: ప్రిన్సిపల్

నవతెలంగాణ - మిడ్జిల్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుండి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రిన్సిపల్ వెంకటయ్య ఒకరు ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభించడానికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ముఖ్యఅతియ పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో చదువుకునే పిల్లలు చాలా నిరుపేదలని పేద పిల్లల కోసం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుత రెడ్డి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గతంలో దాతల సహకారంతో మధ్యాహ్న భోజనాన్ని కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని అని తెలిపారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

- ప్లానర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి నవ తెలంగాణ బృందం 2024 ఏడాది శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నవ తెలంగాణ రీజినల్ మేనేజర్ కార్తీక్ ఉమ్మడి జిల్లా



ప్రతినిధి పరిపూర్ణం డివిజన్ ఇంచార్జి ప్రవీణ్ కుమార్ విలేకరి ఈ జనార్ధన్ కలసి 2024 నవ తెలంగాణ ప్లానర్ అందించి శుభాకాంక్షలు తెలిపారు.

బంకులలో వాహనాల బారులు



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకంగా రాష్ట్ర ట్యాంకర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదులోని ఇందిరాపార్కు దగ్గర ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం మా డిమాండ్లు పరిష్కరించక పోతే ఐదో తేదీ నుండి సమ్మెలోకి వెళ్తామని ప్రకటించారు. ఈ వార్త కాస్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో జిల్లా కేంద్రంలోని పెట్రోల్ బంకులు వాహనదారులతో కిటకిటలాడుతున్నాయి. సాయంకాలం రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ వాహనదారుల్లో నమ్మకం కుదరడం లేదు. ఇదే అదునుగా పెట్రోల్ బంకు యజమానులు చేతివాట ప్రదర్శించుకున్నట్లు వాహనదారులు ఆరోపిస్తున్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- బాలానగర్.

2024 నవ తెలంగాణ క్యాలెండర్ను మాజీ మంత్రి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి. మంగళవారం ఉదయంహైదరాబాద్ తన నివాసంలో క్యాలెండరును ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ప్రజాశక్తిగా కొనసాగుతున్న ప్రజాశక్తి నేడు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత నవ తెలంగాణగా మార్చుకొని పాఠకులకు సమాచారాన్ని చేరవేస్తున్న పత్రిక నవ తెలంగాణ నిజాలను నిర్భయంగా పెట్టి పాఠకులకు సేవలందిస్తున్న పత్రిక నవ తెలంగాణ ప్రతి సంవత్సరం పాఠకులకు అందజేస్తున్న నూతన సంవత్సర క్యాలెండర్లు చాలా అద్భుతంగా ఉన్నాయని ఆయన కొనియాడారు.అనంతరం నవ తెలంగాణ డైరీ ష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణలో మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పరిపూర్ణం. బాలానగర్ విలేకరి యాదయ్య. డివిజన్ ఇంచార్జి ప్రవీణ్ కుమార్ పలువురు ఉన్నారు.

ఉచిత హామీలకు బిజెపి వ్యతిరేకం

- నేను బీసీని పార్లమెంట్ సీటు నాకే
- బిజెపి పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్



మహబూబ్ నగర్ : బిజెపి పార్టీ ప్రజలను మోసం చేసి రాజకీయ లబ్ధి పొందడంలో ఇచ్చే ఉచిత హామీలకు వ్యతిరేకమని బిజెపి పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ భారతదేశంలో సన్నాతన ధర్మం హిందువుల ఆరాధ్య దైవం అయోధ్యలో శ్రీరాముడి గుడి లక్ష్యం నెరవేరే రోజు వచ్చేసిందన్నారు. కర సేవకుల 500 సంవత్సర పోరాట ఫలితం విజయవంతం అవుతుందని తెలిపారు. జనవరి 22వ తేదీ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అయోధ్యలో శ్రీరాముడి విగ్రహావిష్కరణ ఆలయ ప్రారంభోత్సవం జరగబోతుందని తెలిపారు. హిందువులందరూ వారి వారి ఇండ్లలో ఐదు దీపాలు వెలిగించి శ్రీరాముని పూజించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ అరాచకపాలన ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సాధ్యం కానీ ఉచిత హామీలు తో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఇచ్చిన హామీలను ఈ రాష్ట్రంలో అమలు చెయ్యాలని బిజెపి పార్టీ ఈ ప్రభుత్వానికి కొంత సమయం ఇచ్చి పోరాటాలకు సిద్ధమవుతుందని తెలిపారు. నేను ఒక బీసీ నాయకుడునని మహబూబ్నగర్ పార్లమెంటు సీటు కోసం గతంలో ప్రయత్నం చేసి పార్టీ ఆదశాల మేరకు తప్పకుండా విషయం గుర్తు చేశారు. ఈసారి తప్పక నాకే సీటు వస్తుందని బీసీగా విజయం సాధిస్తానని భీమా వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మచారి, కృష్ణ వర్ధన్‌రెడ్డి సత్యం తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ఎస్కార్ట్ వాహనం వద్దు..

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఎస్పీకి లేఖ

నవతెలంగాణ-బాలానగర్

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మంగళవారం పోలీస్ ఎస్కార్టును తిరస్కరిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు.నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా నేను ఎక్కడికి వెళ్లినా పోలీసు వాహనాలు ఎస్కార్ట్ వస్తున్నాయని.. సామాన్య ప్రజలకు పోలీసులు సేవలు ఎంతో అవసరం ఉందని.. తన వాహనం ముందు ఎస్కార్ట్ పోలీ సులు కేటాయించే సమయాన్ని ప్రజల సమస్యలు పరిష్కరించడంలో శాంతిభద్రతలు కల్పించడంలో వినియోగించాలని కోరారు. పోలీస్ డిపార్ట్మెంట్లో డిమాండ్కు తగ్గ సిబ్బంది లేనందున నా కోసం పోలీసులను, ఎస్కార్ట్ వాహనాలు వాడొద్దని కోరుతూ మంగళవారం జిల్లా ఎస్పీకి ఎమ్మెల్యే ఫార్మాట్లో అనిరుద్ రెడ్డి లేఖ రాశారు.ఈ విషయం జడ్చర్ల నియోజక వర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారింది. కాగా జడ్చర్ల నియోజ కవర్గం ప్రజలు ఎమ్మెల్యే నిర్ణ యాన్ని స్వాగ తిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడు తున్నారు. కాగా ఎమ్మెల్యే నిర్ణ యంపై జిల్లా ఎస్పీ ఎలాంటి నిర్ణ యం తీసుకుం టారని నియోజకవర్గ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



వన్నె కలిగిన యెన్నం

- నిరాడంబరం, మదు స్వభావి ఆయన వ్యక్తిత్వం
- రాజకీయాలకు అతీతంగా పాలన
- నేడు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పుట్టినరోజు



నవ తెలంగాణ-
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణ విడిపోయిన తర్వాత మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచి ఉద్యమ నాయకుడు శ్రీనివాస్ గౌడ్‌ను గెలిపించారు. హైదరాబాదులో మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్‌గా ఉన్నా అతను జేఏసీ చైర్మన్ గా ఉండి రాష్ట్ర సాధన కోసం ఉద్యమించాడు. ఉద్యోగస్తులందరినీ ఏకతాటిపైకి ఇచ్చి తెలంగాణ వాదాన్ని వినిపించాడు. విద్యార్థులు యువకులు ప్రాణ త్యాగాలతో ఉద్యోగస్తులు ప్రజల ఆందోళనలతో కేంద్రం దిగివచ్చి ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించింది. 2014లో మొదటిసారి జరిగిన ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా శ్రీనివాస్ గౌడ్ గెలుపొందారు.ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథం ముసుగులో వ్యక్తిగత ప్రయోజనాలే మిన్నగా పనిచేశారనే ఆరోపణలే అధికమని ప్రజలు అంటున్నారు. బీఆర్ఎస్ ఇచ్చిన హామీలలో ప్రధానంగా రుణమాఫీ ఉచిత విద్యుత్తు రైతుబంధు వంటివి ప్రజలను ఆకర్షించాయి. దీంతో 2018 డిసెంబర్లో జరిగిన ఎన్నికలలో సైతం బీఆర్ఎస్ కే పట్టం కట్టారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ మంత్రిగా భాద్యతలు చేపట్టిన తర్వాత అరాచకాలకు అంతులేకుండా పోయిందని పలువురు చర్చ జరుగుతున్నా ఆయన పట్టించుకోలేదు. ఆయనపై సెటిల్మెంట్లు ,భూ కబ్జాలకు పాల్పడ్డారని ఆరోపణలున్నాయి.అదేవిధంగా ఆయన తమ్ముడు శ్రీకాంత్ గౌడ్ చేసిన అరాచకాలకు అంతులేకుండా పోయిందని, భూములు కబ్జా చేసి ఆక్రమించుకున్నారని జగమేరిగిన సత్యం. ఎవరైనా ఎదురు తిరిగితే కేసులు పెట్టి జైలుకు పంపే పరిస్థితులు వచ్చాయి. అందులో భాగంగానే పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్‌ను కేసుల పరంగా అనేక ఇబ్బందులపాలుకు గురి చేశారు. దీంతో న్యాయపరంగా శ్రీనివాస్ గౌడ్‌ను ఎదుర్కోవాలని నిర్ణయించుకున్నాడు.శ్రీనివాస్ గౌడ్ నామినేషన్ వేసే ముందు సమర్పించిన అపిడ వీట్లు అక్రమాలపై కోర్టు కేసులు నడుస్తున్న సమయంలోనే సరిగ్గా 2023లో శాసన సభ ఎన్నికల్లో శ్రీనివాస్ గౌడ్‌కు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని నిర్ణయించుకొని, రాజకీయ కోటను బద్దలు కొట్టినాయకుడి కోసం వెతికారు. సరిగ్గా అదే సమయంలో యెన్నం శ్రీనివాసరెడ్డి బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీ చేరారు. అప్పుడే అనుకున్నారు శ్రీనివాస్ గౌడ్ ను ఓడించ గల సత్తా గలిగిన వ్యక్తి వస్తాడని, గతంలో ఒక సారి ఎమ్మెల్యే గా గెలిచిన యెన్నం శ్రీనివాసరెడ్డి రెండున్నర సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. తను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పారదర్శకంగా పాలన సాగించాడు. రాజకీయాలకతీతంగా రాజ్యాంగ ఫలాలు అందేలా చూశాడు. వ్యాపారాలు కాంట్రాక్టు పనులు ఎక్సైజ్ వంటి రంగాలను నడిపే వారి నుంచి నయా పైసా ఆశించలేదు. అలాంటి వ్యక్తి నిలబడితే గెలిపించుకుంటామని భావించి నియోజకవర్గ ప్రజలకు హామీనిచ్చారు. అధికార పార్టీ ఎమ్మెల్యే కోట్లు ఖర్చుపెట్టిన యెన్నం శ్రీనివాస్ రెడ్డి గెలుపు ఆగ లేదు. వదిలే స్వచ్ఛందంగా వచ్చి ప్రచారాలు నిర్వహించారు. ముఖ్యంగా యెన్నం గెలుపులో రాధా అమర్, రాఘవేందర్ రాజ్,మైత్రి యాదయ్య, ఎస్.పి వెంకటేష్, సురేందర్ రెడ్డి ఇలా అనేకమంది యెన్నం శ్రీనివాస్ రెడ్డికి తోడయ్యారు. ముఖ్యంగా అధికార పార్టీ నాయకులు అరాచకాలకు ముగింపు పలికాలని లక్ష్యంతో నియోజకవర్గంలో పని చేశారు. దీంతో ఎన్నికల్లో శ్రీనివాస్‌గౌడ్‌పై 18 వేల ఓట్ల మెజార్టీ తో గెలుపొందారు.ఎమ్మెల్యేగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి గెలిచిన తర్వాత సాదాసీదాగా ముందుకు కదులుతున్నారు. ముఖ్యంగా విజయోత్సవాలకు, శాలువాలకు.బొకేన్లు,బ్యానర్లకు దూరంగా ఉంటూ ప్రతి ఒక్కరిని కలిసి ప్రయత్నం చేస్తున్నారు. వీలైతే ఒక పుస్తకాలు, నోట్‌బుకులు తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నెల రోజుల నుంచి వస్తున్న పుస్తకాలు పేద విద్యార్థులకు పంపిణీ చేయడానికి సిద్ధమౌతున్నాడు.నేడు పుట్టినరోజు సందర్భంగా సైతం ఎటువంటి ఆడంబరాలు లేకుండా చూడాలని అభిమానులను కార్యకర్తలను కోరారు.

> ధైర్యశాలి,నిరాడంబరం, మదు స్వభావం లాంటి సుగుణాలు ఆయనలో కనిపిస్తాయి. రాజకీయాలకతీతంగా, రాజ్యాంగఫలాలు ప్రజలకు అందించడంలో ఆయనకు ఆయనే సాటి. గతంలో ఈ నియోజకవర్గంలో రాక్షస పాలన సాగుతుంటే బాధితులకు భరోసా ఇచ్చి నేను ఉన్నానని అంటూ ప్రజల మధ్యకు వచ్చి అండగా నిలిబడి,బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచాడు. రాజ్యాంగేతర శక్తులకు కాలం చెల్లిందని సవాల్ విసిరారు. దీంతో తెలంగాణ రాష్ట్రం వచ్చిన దశాబ్ధ పాలనలో అన్నదమ్ముల బలైనా ప్రజలకు దమ్మున్న నాయకుడు వచ్చాడని భావించి మహబూబ్ నగర్ నియోజకవర్గ ప్రజలు ఆయన అండగా నిలిచారు.ఫలితం చూసి ఊపిరి పీల్చుకున్నారు.



ప్రజల సంక్షేమం కోసమే ప్రజా పాలన

- సిడబ్ల్యూసీ మెంబర్ వంశీచందర్ రెడ్డి





నవ తెలంగాణ- మిడ్జిల్

ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వము ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలన్నీ అర్హులైన పేదలందరికీ అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని సిడబ్ల్యుసి మెంబర్ కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే వంశీచందర్ రెడ్డి అన్నారు. మండలంలోని వస్పుల గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేక ఆహ్వానితులు వంశీ చంద్ రెడ్డితో కలిసి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని తెలిపారు. అర్హులైన పేదలందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు, మహాలక్ష్మి పథకంలో మహిళలకు 2500 రూపాయలు 500 లకు గ్యాస్ రైతు భరోసా, గృహ జ్యోతి చేయూత పథకాలకు లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని ప్రజలను కోరారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చిన తీసుకొచ్చామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను ప్రభుత్వ అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని అన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ కుమార్ సాయిల్ తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి నివాళులు అర్పించారు. ప్రజా పాలన కార్యక్రమం లో భాగంగా మండలంలోని కంచనపల్లి, రాణి పేట, బైరంపల్లి ,గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజు నాయక్ ఎంపీడీవో సాయి లక్ష్మి మండల గిర్ధవరి రామాంజనేయులు ఎంపీటీసీ సభ్యులు మహ్మద్ గౌస్, నరసింహ రాజారెడ్డి, గ్రామాల సర్పంచులు, మధుసూదన్ రెడ్డి, నిరంజన్, అక్తర్ బేగం, పంచాయతీ కార్యదర్శులు మండల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడవద్దు అండగా ఉంటాం

-సిడబ్ల్యుసి మెంబర్ వంశీధర్ రెడ్డి

కుమారుడిని కోల్పోయినవని అధైర్య పడవద్దని పార్టీ పరంగా అండగా ఉంటామని సి డబ్ల్యూ సి మెంబర్ వంశీచందర్ రెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. మిడ్జిల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తంగెళ్ళ అల్వాల్ రెడ్డి కుమారుడు సోమవారం బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందడంతో మంగళవారం మండలంలోని వాడియాల గ్రామంలోని ఆయన స్వగృహంలో స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటికి పెద్ద కుమారుడు చనిపోవడం చాలా బాధగా ఉందని ఇలాంటి సందర్భాలలోనే తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు మనోధైర్యాన్ని కల్పించుకోవాలని తెలిపారు. కుమారుడి మరణం కుటుంబానికి కాకుండా కాంగ్రెస్ పార్టీకి మండల ప్రజలకు తీరనిలోటని తెలిపారు. వారి వెంబడి మాజీ జెడ్పిటిసి గౌస్ రబ్బాని, మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, స్థానిక నాయకులు మల్లికార్జున రెడ్డి ,శారద వెంకటయ్య, సాయిలు, వెంకటయ్య, భాస్కర్ నాయక్ ,జహీర్, శంకర్ నాయక్ కృష్ణ యాదవ్, లక్ష్మారెడ్డి మండల నాయకులు తదితరులు ఉన్నారు.

అక్రమార్కుల భరతం పడతా

- ప్రజా పాలన దరఖాస్తులకు విశేష స్పందన
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కొత్త సంవత్సర లో పాత ప్రభుత్వం పాలనలో అక్రమాలకు పాలు పడిన వారి భరతం పడతానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో విలేకరులతో మాట్లాడినారు. 2024 ఏడాది లో కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదలందరికీ న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. గత పాలనలో రాజకీయ నాయకుల విధానాల వలన నిజమైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందలేదని ఆరోపించారు. కొంతమంది అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడి ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకున్నారని వారు ఆరోపించారు. ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో సమగ్ర విచారణ జరిపిస్తామని పత్రిక విలేకరులకు ఇచ్చిన ఇండ్ల విషయంలో కూడా తప్పులు జరిగినట్టు మా దృష్టికి వచ్చిందని విచారణలో దోషులుగా తేలితే చట్టం ప్రకారం శిక్షకు గురవుతారని తెలిపారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను కంప్యూటర్ యొక్క చేసి నిజమైన పేదలందరికీ ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీలు అందిస్తామని తెలిపారు. నన్ను కలవడానికి వచ్చిన వారికి ఇప్పటికే మరోసారి విజ్ఞప్తి చేస్తున్న ఫ్లెక్సీలు కట్టొద్దని, శాలువలు బొకేలు తేవద్దని గుర్తు చేశారు. వచ్చిన వారందరూ నోటు పుస్తకాలు పుస్తకాలు తేవాలని ఇప్పటికే చాలా ఎక్కువ స్థాయిలో వచ్చాయి త్వరలో ఈ నియోజకవర్గ పేద విద్యార్థులకు అందిస్తామని తెలిపారు. నా పుట్టినరోజుకి ఎవరు పత్రికలో యాడ్స్ ఇవ్వొద్దని బ్యానర్లు కట్టొద్దన్నారు. ప్రభుత్వం విద్యా వైద్య ఉపాధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మహబూబ్నగర్ నియోజకవర్గంలో ఉద్యోగ కల్పనకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. త్రిబుల్ ఐటీ మాదిరిగా ఇక్కడ విద్యా కేంద్రాన్ని నెలకొల్పుతామన్నారు. ఒక ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజ్ మహిళ డిగ్రీ కళాశాల తీసుకొస్తానని తెలిపారు. ఇప్పుడున్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మారుస్తామని ప్రకటించారు. 523 సర్వే నెంబర్లు అప్పటి ప్రభుత్వం పట్టాల్సిన అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. పాత కలెక్టర్ కార్యాలయంలో నిర్మిస్తున్న భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి దేనికి ఉపయోగించాలని ప్రకటిస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎం సురేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ మీడియా సెల్ జిల్లా కన్వీనర్ సిజెబెనర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్ కాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకట్ రామ్ రెడ్డి ప్రథమ వర్ధంతి



నవతెలంగాణ- బాలానగర్.

మహబూబ్నగర్ జిల్లా పార్లమెంట్ సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డి. తిరుపతి బోర్డు మెంబర్ మన్య జీవన్ రెడ్డి .తండ్రి కీర్తిశేషులుమన్నె వెంకట్ రామ్ రెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని నవ పేట మండలం గురుకుంట గ్రామంలో మంగళవారం మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్. మాజీ మంత్రి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి. ఆల వెంకటేశ్వర్ రెడ్డి. యాదయ్య .సర్పంచ్ల సంఘం రాజాపూర్ అధ్యక్షులు బచ్చిరెడ్డి. దొండ్లపల్లి ఎంపీటీసీ అభిమన్యు రెడ్డి తోపాటు పలువురు ప్రథమ వర్ధంతిలో పాల్గొన్నారు.మన్నే శ్రీనివాస్ రెడ్డి ప్రథమ వర్ధంతి లో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా పాలనను పరిశీలన



నవతెలంగాణ- బాలానగర్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు సూత్రాల గ్యారెంటీ పనులను గ్రామాలలో ఎలా జరుగుతున్నాయని మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్ శివానంద పటేల్ మండల పరిధిలోని ఉ డిత్యాల గ్రామములో నిర్వహిస్తున్న ప్రజా పాలనను మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తప్పులు లేకుండా కొట్టివేతలు లేకుండా ప్రభుత్వం అందజేస్తున్న ఫారంలో టిక్ చేయాలని ఆయన సూచించారు. ఎలాంటి పొరపాట్లు చేసిన జిరాక్స్ పత్రాలు ఇచ్చిన చెల్లవని ఆయన అన్నారు. అనంతరం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు సూత్రాల గ్యారెంటీ ఫారాలు పకడ్బందీగా పరిశీలించి రాయాల్సిందిగా సూచించారు. పాలనలో ఉడిత్యాల ఎంపీటీసీ ప్రదీప్ కుమార్ .గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్ .ఎంపీడీవో కృష్ణారావు స్పెషల్ ఆఫీసర్ ఏపిఎం నాగరాజు .అంగన్వాడి టీచర్లు. ఆశా వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత.. కేసు నమోదు..

నవతెలంగాణ -వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని భైరాపూర్ వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న అదే గ్రామానికి చెందిన వరికుప్పల విష్ణుకు చెందిన ఇసుక ట్రాక్టర్ ను వెల్దండ పోలీసులు పట్టుకున్నట్లు మంగళవారం ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామం నుండి అక్రమ ఇసుక తరలిస్తున్నట్లు పక్క సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. అనుమతుల్లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కట్టిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఎవరు ఇసుకను తీయరాదని ఎస్ఐ సూచించారు. పట్టుబడిన ఇసుక ట్రాక్టర్ ను సీజ్ చేసి యజమాని విష్ణు పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ముఖ్యమంత్రిని కలిసిన మేఘారెడ్డి



వనపర్తిరూరల్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తో వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తోడి మేఘారెడ్డి మంగళవారం నాడు రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలోని అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు భూములు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం బుద్ధారం రిజర్వాయర్ ఏర్పాట్లు భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారంపై ఆయన చర్చించారు భూములు కోల్పోయినటువంటి రైతులను ప్రత్యేకంగా గుర్తించి వారికి తగిన రీతిలో సహాయ సహకారాలు అందిద్దామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు వనపర్తి నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎలాంటి సహాయ సహకారాలు కావా లన్న ఎల్లవేళలా అండగా ఉంటానని ముఖ్యమంత్రి మేఘారెడ్డికి హామీ ఇచ్చారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యం సంఘం ఎన్నికలను మంగళవారం స్కాలర్స్ బీఈడీ కాలేజ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షునిగా డాక్టర్ పీ. జగదీశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ జీ. వరప్రసాద్ బీ. భాస్కర్ వ్యవహరించారు. వనపర్తి జిల్లాలోని అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్య సభ్యులు అందరూ కలిసి ఈ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా జాగృతి జూనియర్ కళాశాల వనపర్తి అంబటి వినోద్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా రావు జూనియర్ కళాశాల వనపర్తి బస్నూరు రమేష్ రెడ్డి , కోశాధికారిగా త్రివేణి జూనియర్ కళాశాల వనపర్తి నాగరాజు, ఉపాధ్యక్షులుగా సీవీ రామన్ జూనియర్ కళాశాల వనపర్తి జీఎస్ఎస్ ప్రకాష్, నివేదిత జూనియర్ కళాశాల కొత్తకోట వెంకటేష్ గౌడ్ సహాయ కార్యదర్శిగా వివేకానంద జూనియర్ కళాశాల కొత్తకోట శ్రీనివాసులు , రేచింతల గౌరవ అధ్యక్షులుగా సివి రామన్ జూనియర్ కళాశాల కే మల్లికార్జున్ గౌరవ సలహాదారులుగా స్కాలర్స్ జూనియర్ కళాశాల వనపర్తి జి వరప్రసాద్ రావుస్ జూనియర్ కళాశాలకు చెందిన కె రామ్ కుమార్ అసోసియేటెడ్ ప్రెసిడెంట్గా విజ్ఞాన్ జూనియర్ కళాశాల వనపర్తి రాజేశ్వరరావు వాగ్దేవి జూనియర్ కళాశాల వనపర్తి స్వప్న ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శులతో పటు మిగతా సభ్యులను అన్ని కళాశాల యాజమాన్యాలు శాలువా బోకేలతో ఘనంగా సన్మానించారు.

'ప్రజాపాలన'ను సద్వినియోగించుకోవాలి

- జాయింట్ కలెక్టర్ తిరుపతిరావు



వీపనగండ్ల : మండలంలోని తూంకుంటలో మంగళవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ తిరుపతిరావు ఆకస్మికంగా తనిఖీ చేసి దరఖాస్తుల పనితీరు అక్కడి పరిస్థితులు వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని, అధికారులు గ్రామాలలో టాంటాం వేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా దరఖాస్తులు స్వీకరణ సందర్భంగా టెంటు సౌకర్యం, తాగునీటి వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కథలప్ప ఎంపీ ఓ శ్రీనివాస్, ఏపీవో శేఖర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



వీపనగండ్ల : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని వీపనగండ్ల సర్పంచ్ నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో నాలుగో అంగన్వాడీ సెంటర్లో అంగన్వాడీ చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు బాలామృతం , పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం గ్రామ అధ్యక్షురాలు ఎల్లమ్మ , అంగన్వాడీ కార్యకర్తలు , సుగుణ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ముఖాల్లో సంతోషం నింపాలి : కలెక్టర్

వనపర్తి : నూతన సంవత్సరంలో అన్ని శాఖల ఉన్నతాధికారులు ఆయా శాఖలకు సంబంధించిన ప్రజల సమస్యలు పరిష్కరించి వారి మోములో సంతోషం నింపాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్లో జిల్లా అధికారులతో సమావేశమై అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024 సంవత్సరంలో అధికారులు వారి సిబ్బంది అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అనుకున్న పదోన్నతులు, బదిలీలు జర గాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అదే సమయంలో కాలం మారు తుందని, మారుతున్న సాంకేతిక యుగంలో అధికారులు సైతం తమ నైపుణ్యాన్ని పెంచుకొని ప్రజల సమస్యలు పరిష్కరించి వారి మొఖాల్లో సంతో షాలు నింపాలని, అప్పుడే మన ఉద్యోగానికి సార్థకత ఉంటుందన్నారు. ప్రభుత్వం ద్వారా అమలు చేసే అన్ని సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన చివరి లబ్దిదారునికి అందించే విధంగా నిబద్ధత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉదయం నుండే అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వార్ , అదనపు కలెక్టర్ యస్. తిరుపతిరావుతో పాటుగా జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ కు పుస్తకాలు, డిక్షనరీలు, పూల మొక్కలు, బోకేలు ఇస్తూ ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 'ప్రజాపాలన'

- కొన్నూర్ సభలో ఎమ్మెల్యే జీఎంఆర్



మదనాపురం : అక్రమాలకు చోటివ్వకుండా ఉండేందుకే ప్రజాపాలనను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీ. మధుసూదన్‌రెడ్డి అన్నారు. మదనాపురం మండలంలోని కొన్నూర్ గ్రామంలో మంగళవారం జరిగిన ప్రజాపాలన గ్రామ సభకు జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్ర జల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పాలన సాగిస్తుంది సూచిం చారు.రాజకీయాలు, అక్రమాలకు తావివ్వకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తామని వెల్లడించారు. గత బిఆర్ఎస్ పాలనలో ప్రచార ఆర్భాటాలు తప్పా అభివృద్ధి ప్రగతి జరిగిందే లేదని ఎద్దేవా చేశారు.కార్యక్రమంలో తహసీల్దార్ అబ్రహాం లింకన్, ఎంపీడీఓ నాగేందర్, సర్పంచ్ జగన్,ఎంపీటీసీ శరత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గజ్జల నాగన్న, జగదీష్,వడ్డే కృష్ణ, ఆవుల రాఘవేంద్ర, చుక్క మహేష్,నారాయణ రెడ్డి, శేఖర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పాఠశాల సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

ఆత్మకూరు : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో అమరచింత మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎస్ఎఫ్ఐ నాయకులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సహాయ కార్యదర్శి కే రాఘవ, జిల్లా ఉపా ధ్యక్షులు మహేందర్, మండల నాయకులు రమేష్, మాట్లాడుతూ.. మన ఊరు.. మనబడి కింద గత ప్రభుత్వం డైనింగ్ ,మూత్రశాలలు వివిధ తర గతి గదులను అసంపూర్తిగా ఏర్పాటు చేశాయని, ప్రస్తుతం కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం వాటిపై దృష్టిపెట్టి పూర్తి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రశాంతి,లక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పోరాట యోధురాలు.. సావిత్రీబాయి పూలే



నర్వ : పంతొమ్మిదో శతాబ్దంలో భారత దేశంలో మహిళా విద్య, మహిళా సాధికారత సాధన కోసం కీలక భూమిక పోషించిన వారిలో ముఖ్యులు జ్యోతి రావు పూలే సతీమణి, ప్రముఖ భారతీయ సంఘ సంస్కర్త, విద్యావేత్త, కవయిత్రి సావిత్రీబాయి పూలే అని చెప్పవచ్చు. ఆమె చేసిన నిరుపమాన సేవలను నేటికీ భారతీయులు స్మరించు కుంటున్నారంటే సావిత్రీబాయి అంతాఇంతా కాదు. జనవరి 3వ తేదీ ఆమె జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం.

రైతు కుటుంబంలో పుట్టి..
చదువుపై మక్కువ పెంచుకుని..

మహారాష్ట్రలోని ప్రస్తుత సతారా జిల్లా నైగావ్ పట్టణంలో 1831వ సంవత్సరం జనవరి మూడో తేదీన ఓ రైతు కుటుంబంలో సావిత్రి బాయి పూలే జన్మించారు. ఆమె తల్లిదండ్రుల పేర్లు ఖండోజి నెవెషే పాటిల్, లక్ష్మీ ఆ రోజుల్లో ఆడపిల్లలకు చిన్న వయసులోనే వివాహం చేసేవారు. దీంతో 1840 సంవత్సరంలో సావిత్రీబాయి 12 ఏళ్ల వయసులోనే జ్యోతి రావు పూలేతో వివాహం జరిగింది. చిన్ననాటి నుంచి ఆమెకు చదువంటే ఎంతో ఆసక్తి ఉండటంతో తన భర్త జ్యోతి రావు పూలే సామాజిక కార్యకర్త, సంఘ సంస్కర్త కావడంతో ఆమెను చదువుకోమని ఎంతగానో ప్రోత్సహించారు. ఆయనే చదవడం, రాయడం నేర్పించారు. ఆమె సాధారణ పాఠశాల నుంచి మూడు, నాలుగవ సంవత్సరం పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి బోధన పట్ల మక్కువ పెంచుకున్నారు. అహ్మద్ నగర్లోని ఒక సంస్థలో చేరి శిక్షణ పొందారు. సావిత్రీ బాయి పూలే అన్ని ప్రయత్నాలలో జ్యోతీరావు పూలే ఆమెకు అండగా నిలిచారు.

బ్రిటిష్ ప్రభుత్వం నుంచి సత్కారం..

1848 సంవత్సరంలో జ్యోతీ రావు పూలే, సావిత్రీబాయి పూలేలు కలిసి పూణేలో బాలికల విద్యాభివృద్ధి కోసం మొదటి సారిగా పాఠశాలను ప్రారంభించారు. ఇందుకు కుటుంబం నుంచి, సంఘం నుంచి వారు బహిష్కరించ బడినప్పటికీ వెనుకంజ వేయకుండా సంకల్ప బలంతో ముందుకు సాగిపోయారు. ఇంత ధృఢ నిశ్చయంతో వున్న దంపతులకు వారి స్నేహితులు సాయం చేశారు. పాఠశాల ప్రారంభించడానికి తమ ప్రాంగణాన్ని వినియోగించుకోమని స్థలం కూడా వారే ఇచ్చారు. ఇక ఆ తర్వాత సావిత్రి బాయి పూలే ఈ పాఠశాలకు ప్రథమ ఉపాధ్యాయురాలిగా వ్యవహరించారు. 1852 సంవత్సరంలో ఆమె ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పేరు తెచ్చుకున్నారు. విద్యా రంగంలో సావిత్రీ బాయి చేసిన కృషికి గుర్తింపుగా బ్రిటీష్ ప్రభుత్వం పూలే కుటుంబాన్ని సత్కరించింది. మహిళా హక్కులు, గౌరవం, ఇతర సామాజిక సమస్యలపై వారికి అవగాహన కల్పించేందుకు సావిత్రీ బాయి పూలే మహిళా మండలిని కూడా నెలకొల్పారు. అంతేకాదు వితంతువులకు శిరోముండనం చేసే ఆచారాన్ని వ్యతి రేకిస్తూ ముంబై, పూణే నగరాలలో క్షురకుల సమ్మె నిర్వహించడంలో విజయం సాధించారు. నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేసిన బాల్య వితంతువులకు విద్యను అందించడం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారు. బాల్య వివాహాలు, సతీసహగమనానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా ప్రచారం చేశారు. కుల, లింగ ఆధారిత వివక్షతను నిర్మూలించడంలో చురుకుగా పని చేశారు.

అవమానాలు భరించి.. ఆశయం వైపు కదిలి..

పాఠశాల నిర్వహణకు సంబంధించి విరాళాలు సక్రమంగా అందక పోవడం, పాఠ్యాంశాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడం వంటి పలు కారణాలతో పూలే దంపతులు నిర్వహిస్తున్న మూడు పాఠశాలలు 1858 సంవత్సరంలో మూతబడ్డాయి. అయినప్పటికీ ఎక్కడా అధైర్య పడకుండా పూలే దంపతులు అణ గారిన ప్రజలను విద్యావంతులను చేసే బాధ్యతను తమపై ఉందన్న ధృఢ సంకల్పంతో ముందుకు సాగారు. ఈ బృహత్ ప్రయత్నంలో ముందడుగు వేస్తూ .18 పాఠశాలలను తెరిచి వివిధ కులాల పిల్లలకు విద్యా బోధన చేశారు. ఇది గిట్టని కొందరు సావిత్రీ బాయి పూలేకు అనేక అవరోధాలు, అవమానాలకు గురిచేశారు. అయినా.. అటువంటి వాటిని ఆమె లెక్క చేయలేదు. ఈ దశలోనే ఆమెతో మరికొందరు సంఘ సంస్కర్తలు చేతులు కలిపారు. 1855 సంవ త్సరంలో పూలే దంపతులు రాత్రి వేళ నిర్వహించే పాఠశాలను కూడా ప్రారంభించి విద్యా బోధన చేశారు. పాఠశాలల నుండి పిల్లలు చదువుకు అర్ధరంతంగా స్వస్తీ చెప్పకుండా స్టైఫండ్ (ఉపకారవేతనం) కూడా పూలే దంపతులు ఇచ్చేవారు. విద్య ప్రాముఖ్యత పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు సావిత్రీ బాయి పూలే తరచూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించేవారు.

భర్త చితికి నిప్పంటించిన భార్యగా
చరిత్రలో నిలిచి..

అంటరానితనం, కుల వ్యవస్థను నిర్మూలించడం, అట్టడుగు కులాల ప్రజలకు సమాన హక్కులు కల్పించడం, హిందూ కుటుంబ జీవితాలను సంస్కరించడం వంటి కార్యక్రమాల్లో సావిత్రీబాయి పూలే తన భర్తతో కలిసి తీవ్రంగా కృషి చేశారు. అంటరాని వారి నీడను అపవిత్రమైనదిగా భావించి దాహంతో ఉన్న వారికి నీరు అందించడానికి కూడా ఇష్టపడని ఆ కాలంలో ఈ పుణ్య దంపతులు అంటరాని వారి కోసం తమ ఇంటిలో ఏకంగా ఓ నీటి బావినే తవ్వించారు. అంతే కాకుండా స్త్రీలు, శూద్రులు, దళితులు, ఇతర అణగారిన వర్గాలు దోపిడీకి గురి కాకుండా విముక్తి కల్పించడం కోసం 1873వ సంవ త్సరంలో "సత్య సోధక్ సమాజ్" అనే సామాజిక సంస్కరణ సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంస్థలో అనేక సామాజిక వర్గాలకు చెందిన వారు సభ్యులుగా ఉన్నారు. ఈ సంస్థ మహిళా విభాగానికి సావిత్రీ బాయి పూలే నాయకత్వం వహించారు. 1890 నవంబర్ 28 వ తేదీన జ్యోతీ రావు పూలే మరణించారు. ఈక్రమంలో తన భర్త జ్యోతీ రావు పూలే చితికి భార్య స్వయంగా నిప్పు పెట్టడం చర్చనీ యాం శంగా మారింది. సావిత్రీ బాయి చర్యతో కొత్త సంప్ర దాయానికి తెరలేపారు. భారత దేశ చరిత్రలో భర్త చితికి భార్య నిప్పు అంటించిన తొలి సంఘటన ఇదే కావడం గమ నార్హం. సమాజంలోని పాతకాలపు చెడులను అరికట్టడంలో సావిత్రీ బాయి పూలే చేసిన అవిశ్రాంత కృషి, ఆమె చేపట్టిన సంస్కరణలు తరతరాలకు స్ఫూర్తి నిస్తూనే ఉన్నాయి.

శిశు హత్యలను నిషేధించాలని పోరాటం..

1863 సంవత్సరంలో సావిత్రీ బాయి పూలే సమాజానికి ఉపయోగ పడే మరొక గొప్ప సంస్కరణ చేపట్టారు. శిశు హత్యలను నిషేధించాలనే సదా శయంతో "బాల్ హత్య ప్రతి బంధక్ గృహ " పేరుతో దేశంలోనే మొదటి సారిగా శిశు హత్య నిషేధ గృహాన్ని ప్రారంభించారు. గర్భిణీ బ్రాహ్మణ వితంతువులు, అత్యాచార బాధితులు తమ పిల్లలను సురక్షితమైన ప్రదేశంలో ప్రసవించేందుకు దీనిని ఏర్పాటు చేశారు. 1874 సంవత్సరంలో పూలే దంపతులు కాశీ బాయి అనే బ్రాహ్మణ వితంతువుకు పుట్టిన బిడ్డను దత్తత తీసుకుని తద్వారా సమాజంలోని ప్రగతి శీల ప్రజలకు బలమైన సందేశాన్ని పంపారు. వారి దత్తపుత్రుడు ఒక వైద్యుడుగా ఎదిగారు. ఆమె దత్త పుత్రుడు యశ్వంత్ రావు వైద్యుడిగా పేద ప్రజలకు గణనీయమైన సేవలు అందించారు. కుమారుడు నిర్వహిస్తున్న వైద్య చికిత్సలో సావిత్రీ బాయి పూలే చేయూత అందించేవారు. కాలక్రమంలో రోగులకు సేవలు అందిస్తున్న సందర్భంలో సావిత్రీ బాయి పూలే కూడా వ్యాధి బారినపడి 1897 మార్చి 10వ తేదీ తుది శ్వాస విడిచారు. సావిత్రీబాయి భౌతికంగా దూరమైనప్పటికీ భారత దేశ చరిత్ర పుటల్లో ఆమె ఎప్పుడూ నిలిచి ఉంటారు. దీంతోపాటు 1983 సంవత్సరంలో పూణే సిటీ కార్పొరేషన్ ఆమె గౌరవార్థం ఒక స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేసింది. 1998 మార్చి 10న ఇండియా పోస్టు ఒక తపాలా స్టాంపు కూడా విడుదల చేసింది. ఇక ఆమె మరణించి ఏళ్లు గడుస్తున్నప్పటికీ సామిత్రీబాయి జయంతి, వర్ధంతి కార్యక్రమాలు వాడవాడలా ఇంకా నిర్వహిస్తున్నారంటే ఆమె సేవలకు గుర్తింపు అని చెప్పవచ్చు.

'ప్రజాపాలన'లో సమస్యలపై ప్రత్యేక కౌంటర్

• కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వనపర్తి / వనపర్తిరూరల్ : ప్రజా పాలన కార్యక్రమంలో అభయహస్తం సంక్షేమ పథకాల దరఖాస్తులతో పాటు ఇంకా ఏమైనా సమస్యలు ఉన్న అక్కడే ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లు దరఖాస్తులు ఇవ్వాలని కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ సూచించారు. ప్రజాపాలనలో భాగంగా మంగళవారం వనపర్తి మండలంలోని నాచహళ్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలనుంచి దరఖాస్తులు స్వీకరి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను గ్రామస్థాయిలో గుర్తించి అక్కడే పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని,



అభయహస్తం దరఖాస్తులతో పాటు ప్రజల వ్యక్తిగత సమస్యలు లేదా గ్రామ సమస్యలు ఉన్నట్లయితే తెల్లకాగితంపై రాసి ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లో ఇవ్వాలని తెలిపారు. దరఖాస్తులు రాసిన ప్రతి అక్షరం వారి బాధలు సమస్యలు ఉంటాయని, దీంతో అధికారులు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వారి సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో పరిష్కారం కాని పక్షంలో తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అభయహస్తం దరఖాస్తులను ఎలా పూరించాలనే విషయం చాలామందికి తెలియదని,





దీంతో గ్రామాల్లో చదువుకున్న యువత ఫారాలను నింపడంలో సహకరించాలని కోరారు. దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు రేషన్ కార్డు జిరాక్స్ పొందుపరిచి ఇవ్వాలని తెలిపారు. ఎంపీపీ కిచ్చారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు అన్ని గ్రామాలు తండాల్లో తిరిగి ప్రజల సమస్యలు గుర్తించడం జరిగిందని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించుకోవడానికి కార్యాలయాల చుట్టూ తిరగవలసిన అవసరం లేదని, ప్రజాపాలన కార్యక్రమం కింద అధికారులు ప్రజాప్రతినిధులే ప్రజలవద్దకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచడం జరిగిందని, మిగిలిన హామీలను ప్రజాపాలన కార్యక్రమం కింద దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వృద్ధాప్య పింఛన్లు 2000 నుంచి 4 వేలకు పెంచడం జరుగుతుందని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతుందని, రూ. 12000 ఆర్థిక సహాయం అందజేస్తుందని అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నాచహళ్లి గ్రామంలో సిసి రోడ్డు డ్రైనేజ్ సిస్టం అస్తవ్యస్తంగా ఉందని, బాగుచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అంతకుముందు జిల్లా యువజన సర్వీసుల శాఖ జిల్లా అధికారి సుధీర్ రెడ్డి ముఖ్యమంత్రి సందేశాన్ని సభలో చదివి వినిపచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుదర్శన్ , గ్రామ సర్పంచి మంద శశిరేఖ , ఉపసర్పంచ్ అబ్దుల్లా , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'ప్రజాపాలన'

ఆత్మకూరు : ఆత్మకూరు, అమరచింత మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాలలో మంగళవారం ప్రజాపాలన కార్యక్రమం కొనసాగింది. ఆత్మకూరు పట్ట ణంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో నాలుగు ,ఆరు, ఏడు, పదో వార్డులలో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రీ రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్లు మహేశ్వరి ,యాదమ్మ లినాగలక్ష్మి, తబ్సుం బేగం, తదితరులు పాల్గొన్నారు. మరియు మోట్లపల్లి, రేచింతల, గ్రామాలలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రాజు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అమరచింత మండల కేంద్రంలో వివిధ వార్డులలో ,మస్తీపురం, కొంకన్ వానీపల్లి గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమం కొనసాగింది.

పెబ్బేరు : పెబ్బేరు మండలంలోని సూగూర్‌లో మంగళవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని మండల అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సూగూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నరసింహ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్ర ప్రజానికానికి ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని పేర్కొన్నారు. మిగిలిన ఐదు పథకాలను దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన కార్యక్ర మంపై ఎవరూ ఆందోళన చెందవద్దని, ఇది ఒక నిరంతర ప్రక్రియని ప్రజలకు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అని ఉద్దేశాన్ని తీసుకొస్తుందని భరోసా ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీచ్చన్న యాదవ్ మండగిరి రాముడు మండగిరి ఉషన్ బోయ్య శ్రీనివా సులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


నూతన సంవత్సర శుభాకాంక్షలు : ఎస్పీ

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్ అధికారులకు సిబ్బందికి ఎస్పీ రక్షిత కె మూర్తి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గడిచిన సంవత్సరంలో పోలీస్ శాఖలు ఎన్నో నూతన వాడెవడికలను అధునాతన సాంకేతికతను అందించడమే కాకుండా సిబ్బంది పూర్తిస్థాయి నిర్వహణ ఎంతగానో దోహద పడేలా చేసిందని లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులకు నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను చట్టపరిధిలో పరిష్కారం చేస్తూ ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండే అవకాశం ఉంటుందని ఆమె అన్నారు బేసిక్ పోలీసింగ్ విధానాన్ని అవలంబిస్తూ ప్రజలకు మరింత చేరువ అవ్వాలని సూచించారు ఈ నూతన సంవత్సర ంలో కూడా అదే శైలిలో అధికారులు సిబ్బంది పనిచేయాలని సిబ్బంది వృత్తిపరంగా నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేయాలని ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లో పనితోపాటు ఆరోగ్య విషయంలో కూడా జాగ్రత్త తీసుకోవాలని ఆమె తెలిపారు గత సంవత్సరంలో జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛ ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు నిర్వహించడంలో కృషి చేసినటువంటి అధికారులకు ఆమె ప్రత్యేక అభినందనలు తెలియజేశారు రాబోయే ఎలక్షన్లు కూడా అధికారులు సిబ్బంది ఇదే రీతిలో జరిగేలా సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయం పరిపాలన అధికారి తాజుద్దీన్ డిఎస్పి ఆనంద రెడ్డి జిల్లా ఎస్ బి సి ఐ మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్ , అప్పలనాయుడు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో..
అక్రమ నిర్మాణాలు తొలగించాలని వినతి

మదనాపురం : మదనాపురం మండలం అజ్జకోలు గ్రామంలో ఉన్న 314, 315సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమి అక్రమార్కుల చేతిలో కబ్జాకోరులుగా మారుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. మంగళవారం తహసీల్దార్ అబ్రహం లింకన్‌కి వినతి పత్రం అందించి విలేఖరులతో మాట్లాడారు. పైన చూయించిన సర్వే నెంబర్ లలో 1ఎకర 31గంటల ప్రభుత్వ భూమి ఉందని పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఫిర్యాదు మేరకు 2007లో మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ సర్వే చేయించి ప్రభుత్వ భూమి అని నిర్ధారణ చేశారన్నారు. కొంత మంది వ్యక్తులు అట్టి భూమిని కబ్జా చేస్తూ పైర





వీల ముసుగులో అక్రమ నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. 2022 సంవత్సరంలో మళ్ళీ గ్రామస్తుల ఫిర్యాదు మేరకు మండల అధికారులు మళ్ళీ హద్దులు పాతేసి ప్రజలకు వివరించారని వెల్లడించారు. గత కొన్ని రోజుల నుంచి అధికారుల సూచనలను భేఖతారు చేస్తూ ఆ సర్వే నెంబర్ లో నిర్మాణాలు చేపడుతూ అక్రమార్కులు ఆజ్యం పోసుకుంటున్నారని ఆరోపించారు. అదికారులు స్పందించి గత కొన్ని సంవత్సరాలుగా బౌండరీలో రక్షణగా ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.

ఎల్ఓసీ అందజేత

వనపర్తిరూరల్ : వనపర్తి మండలంలోని చిట్యాల గ్రామం తూర్పు తండాకు చెందిన క్రీడాకారిణి శాంత కుమారికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన లక్ష రూపాయల ఎల్ఓసీని హైదరాబాద్లోని ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. తనకు ఎల్ఓసీ రావడానికి సహకరించిన తూడి నవనీత్‌రెడ్డి, చిట్యాల రఘుపతిరావు ,మూడవ గోపాల్‌కుకృతజ్ఞతలు తెలిపారు. అలాగే గోపాల్పేట మండలం పలికేపాడు గ్రామానికి చెందిన చెన్నమ్మకు ఆస్పత్రి చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ను హైదరాబాద్లో ఎమ్మెల్యే కార్యాలయంలో రెండు లక్షల ఎల్ఓసీ అందజేశారు. ఇందుకు కృషి చేసిన గోపాల్పేట మండల సత్యశీలరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



ఈకేవైసీ సాకుతో అధిక వసూలు

నవతెలంగాణ -వంగూరు



200 తో లైటర్ తీసుకోవాలి అంటున్న ఏజెన్సీబలవంతపు వసూళ్లతో లబోదిబో మంటున్న లబ్ధిదారులు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో ఒకటైన గ్యాస్ సిలిండర్ పథకానికి అర్హులు కావాలంటే ఈ కేవైసీ చేయిస్తేనే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వస్తుందని పుకార్లు లేపుతూ ఏజెన్సీ యాజమాన్యం తమ జేబులు నింపుకునేందుకు అమాయక పేద ప్రజల నుండి అక్రమంగా తమ ఏజెన్సీలో ఉన్న వస్తువులను తీసుకోవాలంటూ బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్న వైనం చోటుచేసుకుంది . రాష్ట్ర ప్రభుత్వం 500 కి అందిస్తున్న సిలిండర్లు సంబంధం లేకపోయినా ఏజెన్సీలు మాత్రం తమ సంపాదనను పెంచుకునేందుకు నయా దందాకు తెర లేపారు . రొక్కడితే కానీ డొక్కాడని పేద ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచి పేద ప్రజలను ఆదుకునేందుకు ముందుకు వస్తుంటే గ్యాస్ ఏజెన్సీలు మాత్రం పేద ప్రజల పై గుదిబండ మోపుతున్నారు .వంగూరు మండల కేంద్రంలోని శ్రీ సాయి అమృత గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది ఈ కేవైసీ చేయాలంటే లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తూ కొర్రీలు పెడుతున్నారని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఒక్కొక్క లబ్ధిదారుల నుండి 200 చొప్పున వసూలు చేస్తూ గ్యాస్ లైటర్ తీసుకోవాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మాకు ఇంట్లో లైటర్ ఉందని చెప్పినా కూడా వినకుండా కచ్చితంగా తీసుకోవాలని లేకుంటే ఈ కేవైసీ చేయలేమని బాహాటంగా చెప్తున్నారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి గ్యాస్ ఏజెన్సీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

జనవరి 22ను పండుగగా జరుపుకోవాలి

- విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు పి. వెంకటేశ్వర శర్మ

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



జనవరి 22వ తేదీన అయోధ్యలో శ్రీరామచంద్రమూర్తి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం జరుగుతున్నందున ఆరోజున ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు ఐదు దీపాలు వెలిగించి పండుగల జరుపుకోవాలని విశ్వహిందూ పరిషత్, అచ్చంపేట ప్రఖండ అధ్యక్షులు పి. వెంకటేశ్వర శర్మ మంగళవారం పిలుపునిచ్చారు. స్థానిక అచ్చంపేట పట్టణంలోని అంబగుడిలో దేశంలోని అన్ని నియోజకవర్గాల కేంద్రాలకు అయోధ్య రాముడి పవిత్ర అక్షింతల కళశాలు చేరుకున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన ప్రతిఇంటికి జనవరి 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు అయోధ్య రాముడి పవిత్ర అక్షింతలు భక్తి ప్రపత్తులతో వితరణ చేయబడుతున్నవి. ఇట్టి పవిత్ర పుణ్య కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ అన్ని విధాలుగా భాగస్వాములై తరించాలని, జనవరి 22 వ రోజును పండగ జరుపుకుని ఆరోజు సాయంత్రం ప్రతిఇంటి ముందు ఐదు దీపాలు వెలిగించాలని కోరారు.

మల్లేష్‌కు ఘన నివాళి

పెద్దకొత్తపల్లి : మండలం పరిధిలోని గంద్రావుపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ జవాన్ మల్లేష్ ఇటీవల వల్ల హత్యకు గురి అయ్యారు. ఇట్టి విషయం తెలిసిన కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగినేని అభిలాషరావు మృతి చెందిన మల్లేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు . అనంతరం మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం అదే గ్రామానికి చెందిన యాస సరోజమ్మ , పగడాల బాలస్వామి అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నారాయణ పల్లి గ్రామనికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పవన్ గౌడ్ తాత నారాయణ గౌడ్ పది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అదే గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ వెంకట స్వామి రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వీరి వెంట ప్రజాప్రతినిధులు , స్థానిక నాయకులు , గ్రామ ప్రజలు , తదితరులు ఉన్నారు.

సీఎంని కలిసిన చింతలపల్లి జగదీశ్వరరావు

నవతెలంగాణ-పెద్ద కొత్తపల్లి



హైదరాబాద్ లోని తెలంగాణ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి చేపట్టిన తర్వాత మొదటిసారిగా మంగళ వారం కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ చింతలపల్లి జగదీశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసిన బుక్కేనిచ్చి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గానికి నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరైనట్లు తెలిపారు.

రాములుకు నివాళ్లు

కోడేరు :మండల కేంద్రానికి చెందిన ఆది డీలర్ రాములు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కోడేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ కరీం (బాబు),ఆది కురుమయ్య ,దూరెడ్డి సురేందర్ రెడ్డి, పోడేండ్ల నాగశేషయ్య ,ఆది అర్జునయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో వారి నివాసానికి వెళ్లి డీల్లర్ రాములు మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం వారి కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సొప్పరి పెద్ద బాలఫీరు,మిద్దె రామకృష్ణయ్య,ఆది శరత్ బాబు,సాయిరాం రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు ఆది రాజు,చామంతి రాజు,పుట్ట రాము, మానపాడు వెంకటయ్య,గాజుల వెంకటస్వామి, గుట్ట మహేష్ ఉన్నారు.

కుటుంబ కలహాలతో యువతి ఆత్మహత్య

నవ తెలంగాణ- వంగూరు

కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకొని యువతి కుకుడాల ఉషశ్రీ (23)మృతి చెందిన సంఘటన వంగూరు మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లా కుమ్మరోని పల్లి గ్రామానికి చెందిన ఉషశ్రీతో గత నాలుగు సంవత్సరాల క్రితం వంగూరు మండలానికి చెందిన కుకుడాల మహేష్ తో వివాహం జరిగిందని భార్య భర్తలు కొంత కాలంగా బాగానే ఉండడంతో ఒక పాప కు కూడా ఉందని, ఉన్నట్టు ఉండి ఇద్దరు కుటుంబ కలహాలతో గొడవపడి ఉషశ్రీ ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నదని ఆయన తెలిపారు. పంచనామ నిర్వహించి మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, యువతి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కురుమూర్తి తెలిపారు.

ప్రజా పాలనను పరిశీలన

- నవతెలంగాణ కథనానికి స్పందించిన అదనపు కలెక్టర్




నవతెలంగాణ - ఉప్పునుంతల

కలెక్టర్ ఆదేశాలు బేకతారు, ప్రజా పాలన కార్యక్ర మాలు సందర్శించి శనివారం ప్రజా పాలన కార్యక్రమంలో వసతులు శూన్యం అనీ ప్రచురించగా... స్పందించిన అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మంగళవారం పెనిమెళ్ళ, మర్రి పల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్, కదిలిన ప్రభుత్వ అధికారులు వివిధ శాఖల అధికారులు హాజరు, ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం మండలం పరిధిలో అభయ హస్తం ప్రజా పాలన నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మర్రిపల్లి, ఉప్పరిపల్లి, పెనిమెల్ల, సిబితండా గ్రామాలలో సంబంధిత అధికారులు కార్యక్రమాలను నిర్వహిం చారు. ఉప్పరిపల్లి, మర్రిపల్లి లో తాసిల్దార్ తబితారాణి టీమ్ లీడర్ గా వ్యవ హరిస్తూ ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రశాంతంగా కొనసాగించారు. పెనిమెళ్ళ, సీబీ తండా గ్రామాలలో టీం లీడర్ గా ఎంపీఓ నారాయణ బాధ్యతగా విధులు నిర్వహించారు. ఈ ప్రజా పాలన కార్యక్రమంలో జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన శ్యాం ప్రసాద్ రెడ్డి



కందనూలు : ప్రజా పాలన అందించేందుకు టీజేఎస్ ఆలోచనలను పరిగణలోకి తీసుకొని ప్రజా సంక్షేమానికి కృషి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించినట్లు టీజేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్యాం ప్రసాద్ రెడ్డి తెలిపారు మంగళవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సచివాలయంతో ముఖ్యమంత్రిని కలిసి సన్మానించినట్లు వివరించారు అదేవిధంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడంతో వాటి పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేద్దామని హామీ ఇచ్చినట్లు శ్యాంప్రసాద్ రెడ్డి తెలి పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ప్రొఫెసర్ టీజేఎస్ నేత కోదండరాం ఆధ్వర్యంలో చేసిన కృషిని ఆయన దృష్టికి తీసుకు రావడంతో పాటు ప్రభుత్వంలో తగిన భాగస్వామ్యం గుర్తింపు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.

చిన్నారుల జీవితాలతో చెలగాటం




- కల్వకుర్తిలో అనుమతులు లేకుండా ఐస్ క్రీమ్ తయారీ
- మామూళ్ల మత్తులో అధికారులు

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఐస్ క్రీమ్ కంపెనీలు వేయచ్చుగా కొనసాగుతున్నాయి. ఎలాంటి నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా ఐస్ క్రీమ్ తయారు చేసి చిన్నారుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ఐస్ క్రీమ్ కంపెనీల అనుమతులతోపాటు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సిన సంబంధిత శాఖ అధికారులు మామూలు మత్తులో మునిగి తేలుతున్నారు. దీంతో కంపెనీ యజమానులు ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగుతుంది. పట్టణంలో గత కొంతకాలంగా ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. శాంతినగర్ కాలనీ తోపాటు విద్యానగర్, సుభాష్ నగర్, నిర్మల విద్యాలయం తదితర కాలనీలో ఐస్ క్రీమ్ కంపెనీలు పుట్టగొడుగుల విస్తరించాయి. వారు ఐస్ క్రీమ్ ఎలా తయారు చేస్తున్నారు అందులో ఎలాంటి పదార్థాలు కలుపుతున్నారు అనే విషయంలో సంబంధిత శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సి ఉంది కానీ వారు నెల నెల మామూలు తీసుకొని చూసి చూడనట్లు వదిలేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. పట్టణంలో ఐస్ క్రీమ్ కంపెనీలకు చెందిన వ్యాపారులు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కావడంతో వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. గృహ అవసరాల కోసం తీసుకున్న మిషన్ భగీరథ నల్ల నీళ్లను వాడుకొని ఐస్ క్రీమ్ తయారు చేస్తున్నారు. డబ్బు సంపాదనే ధ్యేయంగా వారు ముందుకు సాగుతూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. స్థానిక మున్సిపల్ అధికారుల సైతం చూసి చూడనట్లు వదిలేస్తున్నారని విమర్శలు ఉన్నాయి ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి పట్టణంలో కొనసాగుతున్న ఐస్ క్రీమ్ కంపెనీలపై ఆకస్మిక దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.



కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవ తెలంగాణ- కందనూలు



ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో జిల్లా మరింత అభివృద్ధి చెందాలని ఆయన అకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా పలువురు జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ ను కలసి పుష్పగుచ్చములను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం కలెక్టరేట్ లోను కలెక్టర్ చాంబర్ లో కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ కు జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ కు పుష్పగుచ్ఛము అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ఎఓ చంద్రశేఖర్, కలెక్టర్ సూపరింటెండెంట్ లు కార్తీక్ జాకీర్ అలీ లు కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

డిఆర్‌డిఏ శాఖా డిఆర్‌డిఓ నర్సింగ్ రావు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు అధికారి కొట్ల. తిరుపతయ్య, సర్వే శాఖ.శ్రీనివాస్ రెడ్డి,. సుదర్శన్ బాబు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ వెంకట లక్ష్మీ స్టాఫ్, జిల్లా భూగర్భ జల శాఖ అధికారిణి రమాదేవి, మార్కెటింగ్ శాఖధికారిణీ బాలమణీ, జిల్లా కార్మిక శాఖ అధికారి షఫీయోద్దీన్, జిల్లావైద్య ఆరోగ్య శాఖ సుధాకర్ లాల్, ఆయుర్వేదిక్ విద్యాధికారి డాక్టర్ గోపాల్ నాయక్, జిల్లా మత్స్య శాఖ అధికారి లక్ష్మప్ప, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గొసేయా, లెక్చరర్ లు ఎస్ నవీన, వి. ప్రియదర్శిని, బి. రాజకుమారి తదితర శాఖల అధికారులు కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధికారులతో మాట్లాడుతూ ఆయా శాఖలలో ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేయాలని చెప్పారు. గ్రామ స్థాయి అధికారి నుంచి జిల్లా స్థాయివ అధికారులు జిల్లా అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆదేశాలను జారీ చేశారు.

అదనపుకలెక్టర్‌కు ,ఉన్నతాధికారుల నూతన సంవత్సర శుభాకాంక్షలు

అదనపు కలెక్టర్ కె. సీతారామారావు కు మంగళవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ కె. సీతారామారావు చాంబర్ లో ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛం అందజేసి 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఉద్యోగస్తులు కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యం కోసం వేగవంతమైన పనులు చేయాలని ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ చంద్రశేఖర్, ఆర్డీవో రామ్ రెడ్డి, శ్రీనివాస్ సూపరింటెండెంట్ లు కార్తీక్, జాకీర్ అలీ, కలెక్టర్ సీసీ ఖాజ, టెక్నికల్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు సేవ చేస్తున్న సతీష్ కుమార్



కల్వకుర్తి టౌన్ : కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని శిలార్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సతీష్ కుమార్ సామాజిక సేవ కార్యక్రమాలతో దూసుకుపోతున్నారు. పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగానే గ్రామానికి చెందిన దాదాపు 110 మంది వృద్ధులు, వితంతువులకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామానికి చెందిన బాలికలకు దాదాపు 15 మందికి ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. దాదాపు రూ.15 లక్షలతో చేపట్టనున్న పేపర్ ఇస్తరాకుల తయారీ కంపెనీ ప్రారంభానికి ఈరోజు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ సిలార్ పల్లి లో గత కొంతకాలంగా సామాజిక సేవ కార్యక్రమాలు చేప్డుతూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. నేను సంపాదించిన సంపదలో సగభాగం పేద ప్రజలకు ఖర్చు చేయడానికి నిర్ణయించుకున్నారని చెప్పారు. ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటానని అన్నారు. ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

కందనూలు : నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలో శ్రీపురం రోడ్డులో గల ప్రభుత్వ డిగ్రీ పి జి (ఆర్ట్స్ అండ్ కామర్స్) కళాశాల యందు కామర్స్ బోధించుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు.అభ్యర్థులు పీజీలో కనీసం 55 శాతం మరియు ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు పీజీలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి, అర్హత కలిగి ఉండాలి . బోధన అనుభవం గల వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులు మీ యొక్క జిరాక్స్ సర్టిఫికెట్స్‌తో తేది 05.01.2024 వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోగలరని కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.

గుర్తింపు ఉన్న హమాలీ కార్మికులతోనే పని చేయించుకోవాలి : సీఐటీయూ



నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

గుర్తింపు ఉన్న హమాలీ కార్మికులతోనే పని చేయించుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మల్లేష్ కోరుతూ మంగళవారం నాడు అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి నర్సింహులుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్. మల్లేష్ మాట్లాడుతూ అమ్రాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో పనిచేస్తున్న గంగపుత్ర హమాలీ యూనియన్ కార్మికుల లోడిరగ్ మరియు అన్‌లోడిరగ్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అమ్రాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో గత మూడు సంవత్సరాలు పనిచేస్తున్న గుర్తింపు సంఘమైన గంగపుత్ర హమాలీ కార్మికుల చేత అక్కడున్న ఏడుమంది వ్యాపారస్తులు పని చేయించుకోవడం లేదని, ఒకసారి ప్రభుత్వం ఆధీనంలో లేబర్ ఆఫీసులో గుర్తింపు పొందిన తర్వాత ఆ కార్మికుల చేతనే పని చేయించుకోవాల్సి వుండగా వారు కొనుగోలు చేసిన సరుకులను రైతుల వద్ద నేరుగా కొనుగోలు చేస్తుండడం వల్ల గుర్తింపు పొందిన ఈ హమాలీ కార్మికులకు పని దొరకక కార్మికులకు ఉపాధి కరువై హమాలీ కార్మికుల కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర హమాలీ యూనియన్ నాయకులు వెంకటయ్య, కృష్ణయ్య, కే. తిరుపతయ్య, ఆర్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పత్రిక.. నవతెలంగాణ



నవతెలంగాణ -బల్మూరు

ప్రజా సమస్యలపై పోరాడే పత్రిక నవ తెలంగాణ దినపత్రిక అని అందుకే ప్రజలందరి సమక్షంలో 2024 పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగిందని సిపిఐఎం మండల నాయకులు లాల్ అహ్మద్ అన్నారు. మండల కేంద్రం



బల్మూరులో నవ తెలంగాణ క్యాలెండర్‌ను స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలు యువకులు పాల్గొన్నారు. నవ తెలంగాణ దినపత్రిక అను దినం జనస్వరమని సీపీఐ(ఎం) నాయకులు అన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ .. ప్రజా పోరాటాలలో ముందుండాలని సూచించే దినపత్రిక నవ తెలంగాణ దినపత్రిక అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఆంజనేయులు మాసయ్య యువజన సంఘాల నాయకులు గణేష్, పర్వతాలు, కృష్ణయ్య, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

అచ్చంపేట : పత్రికలు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ఈ సమాజానికి నవ తెలంగాణ పత్రిక చాలా అవసరమని జిల్లా ఫారెస్ట్ అధికారి రోహిత్ గోపిడి అన్నారు. మంగళవారం స్థానిక ఫారెస్ట్ కార్యాలయంలో నవతెలంగాణ 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు పాఠకులకు, సిబ్బందికి ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్ కాలంలో నవతెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని, ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి లక్పతి నాయక్, డివిజన్ రిపోర్టర్ కాలూరి శ్రీను,రూరల్ రిపోర్టర్ నారాయణరావు లు ఉన్నారు.

'ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు'





నవతెలంగాణ- కల్వకుర్తి

ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని సిలార్ పల్లి, ఎల్లికట్ట గ్రామాలలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించి దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కౌన్సిలర్లు గోరేటి శ్రీనివాసులు, ఎజాస్, సతీష్ కుమార్, శ్రీధర్ రెడ్డి, హనుమా నాయక్, కాంగ్రెస్ నాయకులు బొమ్మ ఆంజనేయులు, రామరాజు, రామ్ రెడ్డి, పడకండి వెంకటేష్ తదితరులున్నారు.

పెద్దకొత్తపల్లి :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అభయ హస్తం రాష్ట్రంలోని నిరుపేదలైన అందరికీ అందాల అన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. మంగళవారం మండలపరిధిలోని గంట్రావు పల్లి, చేన్నపురావుపల్లి, యాపట్ల గ్రామా లలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 6 గ్యారంటీల పథకాల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రజా పాలన కార్యక్రమం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు పగడాల చిన్నయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, రామేశ్వరరావు, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లక్ష్మణరావు, మండల తాహసిల్దార్ యూసుఫ్ అలీ, ఎంపీడీవో కృష్ణయ్య, పాల్గొన్నారు.

వంగూరు : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని పలు గ్రామాలలో వంగూరు మండల కేంద్రంతో పాటు వెంకటాపూర్ ఉమ్మాపూర్ గ్రామాలను సందర్శించిన మండల జడ్పీటీసీ కెవిఎన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభయాస్తాం ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎవరు కూడా అధైర్య పడకూడదని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మండల నాయకులు హరీష్ రెడ్డి, వేమారెడ్డి, జనార్ధన్,వెంకట్ రెడ్డి శ్రీనివాసులు,గోపాల్ రెడ్డి, భగవంతు,శ్రీను, పాల్గొన్నారు.

విద్యా రంగం పై ప్రభుత్వం దృష్టిపెట్టాలి : టీఎస్ యూటిఎఫ్

నవతెలంగాణ - తిమ్మాజిపేట

నూతన ప్రభుత్వం విద్యారంగంపై దృష్టి సారించి విద్యారంగంను బాగుచేయాలని పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిస్కరించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ను తిమ్మాజీపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ ఆఫీసర్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ శెట్టి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో 317 ఆధారంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులందరికి న్యాయం చేయాలని కోరారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్స్ పై ఉన్న న్యాయపరమైన చిక్కులు తొలగించి ఈ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని పండిట్, పిఇటి పోస్టుల అప్గ్రేడేషన్ సమస్యను పరిస్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాలలో పారిశుధ్య కార్మికులను నియమించాలని కోరారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు సుప్రీంకోర్టు తీర్పుకు అనుగున్నంగా సమనపనికి సమాన వేతనం ఇవ్వాలని వారికి మినిమం బేసిక్ పే అమలు అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎండి నసీర్ ఎం శ్రీనివాస్ టీఎస్ యుటిఎఫ్ మండల నాయకులు లక్ష్మణ్ ,యాదగిరి రాధాకృష్ణ ,లక్ష్మీ కాంత్ ,సమీర్



ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అనిత ,భాగ్యలక్ష్మి ,అమరసింహ్మా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,నవీన్ ,స్నేహలత, ప్రసన్న,లక్ష్మీ, గీతాంజలి,హారిక, వెంకట్,లక్ష్మీ ప్రసన్నకుమారి, అశోక్ ,విజయ లక్ష్మి ,గీత, తదితరులు పాల్గొన్నారు.

సన్‌షైన్ స్కూల్ విద్యార్థులకు బంగారు పతకాలు



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రం లోని సన్ షైన్ స్కూల్ విద్యార్థులు సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ న్యూఢిల్లీ వారు నిర్వహించిన ఇంటర్నేషనల్ జనరల్ నాలెడ్జ్ ఒలింపియాడ్ పోటీలో పాల్గొని బంగారు పతకాలను గెలు చుకున్నారు. ఈ పతకాలను కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా బంగారు పతకాలు, సర్టిఫికెట్స్ ను విద్యార్థులు నితిన్ కుమార్, రబ్బ, రోహిత్ నందన్ 2వ తరగతి, ప్రజ్ఞ 5వ, అఫాన్ 6వ తరగతి అందుకున్నారు. ఇటువంటి పతకాలు భవిష్యత్‌లో మరిన్ని సాధించాలని విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థులకు జీకే లో ట్రెన్ చేసిన రవి టీచర్‌ను సర్టిఫికెట్‌తో అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అభిలాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సాధన, కరాటే టీచర్ అశోక్, సైన్స్ టీచర్ భవాని తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చు వివరాలను సమర్పించాలి : కలెక్టర్



నారాయణపేట టౌన్ : ఇటీవల జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి నారాయణపేట జిల్లాలోని మక్తల్, నారాయణపేట నియోజకవర్గాలకు పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలన్నిటిని నేటి సాయంత్రం కల్లా సమర్పించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికా రులను ఆదేశించారు. ఎన్నికల ఖర్చు వివరాలకు సంబంధించి ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఇచ్చిన ఎన్నికల ఖర్చుల వివరాలపై మంగళవారం సాయం త్రం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ఖర్చు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లు లేకుండా నేటి సాయంత్రానికల్లా సమర్పించాలన్నారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయిందని, వెంటనే వివరాలను అందజేయాలన్నారు.

దరఖాస్తులు అందుబాటులో ఉంచాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్/మరికల్ : అభయహస్తం దరఖాస్తులను వార్డు, గ్రామ సభలలో ప్రజలకు అందు బాటులో ఉంచాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం నారాయణపేట మండ లంలోని చిన్న జట్రం, ధన్వాడ మండలంలోని కంసాన్ పల్లి, మరికల్ మండలంలోని పస్పుల, అప్పంపల్లి, మక్తల్ మండలంలోని గుడిగండ్ల గ్రామాల్లో కొనసాగుతున్న ప్రజా పాలన గ్రామసభలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఆయా గ్రామ సభల్లో కలెక్టర్ మాట్లాడుతు ప్రజలు దరఖాస్తు పత్రాల కోసం బయటి వ్యక్తులను ఆశ్రయించ కుండా అధికారులు పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. గ్రామ సభల్లో 5 గ్యారెంటీ పథకాల కోసమే కాకుండా ఇంకా వేరే సమస్యలపై ఏమైనా దరఖాస్తులు వస్తున్నాయా అని అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఒక్క దరఖాస్తు సరి చూసుకుని తీసుకునే వరకు ఎంత సమయం పడుతుందని, గ్యాస్ సిలిండర్ కోసం దరఖాస్తు పత్రంలో కనెక్షన్ నంబర్ రాస్తున్నారా ? కంపెనీ పేరు రాస్తున్నారా అని అడిగారు. సా యంత్రం 6 తర్వాత ఏమైనా దరఖాస్తులు వస్తున్నాయా? అని సిబ్బం దిని ప్రశ్నిం చారు. గ్రామ సభల్లో ఎక్కువగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వస్తున్నాయని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. అయితే ప్రజా పాలన దరఖాస్తు పత్రం ఇచ్చిన తర్వాత ఎలాంటి స్టాంపు లేకుండా ఇస్తున్నారని కంసాన్ పల్లి గ్రామ సభలో ఓ దరఖాస్తుదారుడు కలెక్టర్ దృష్టి కి తీసుకురాగా, గ్రామ పంచాయతీ కార్యాలయం స్టాంపు వేసి రశీదు ఇవ్వాలని కలెక్టర్ అక్కడి అధికారిని ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తు పత్రాలను సాయంత్రం ఎక్కడి తీసుకెళ్తున్నారని కలెక్టర్ అడగడంతో, అన్ని గ్రామాల నుంచి సేకరించిన పత్రాలనుఆయా మండలాల ఎంపీడీఓ కార్యాలయాలకు తీసుకెళ్తున్నామని అక్కడి సిబ్బంది కలెక్టర్‌కు తెలిపారు. రైతు భరోసా పథకానికి సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ కాపీ దరఖాస్తు పత్రంతో పాటు జత చేసి ఇవ్వాలని మరికల్ మండలం అప్పంపల్లీ గ్రామసభలో అక్కడి దరఖాస్తు దారులకు కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమాల్లో నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు జాన్ సుధాకర్, రాణా ప్రతాప్, అయామండలాల తహసీల్దారులు, పసుపుల సర్పంచ్ పెద్ద మాలే మహాదేవి, ఎంపీటీసీ జయమ్మ డి నరసింగప్ప, రాజు, రవికుమార్ గౌడ్, జె శ్రీను, ఆటో నరసింహులు, రమేష్, నారాయణ, డీలర్ నరసింహులు, అంగన్వాడీ టీచర్స్,ఆశాకార్యకర్తలు, బుక్‌కీపర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన గ్రామసభలను ..
సద్వినియోగం చేసుకోవాలి :కలెక్టర్

గట్టు : ప్రజాపాలన గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సరిపడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచామని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు.మంగళవారం మండలంలో గొర్లఖాన్‌దొడ్డి గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమాభివృద్ధి కొరకు ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో 5 గ్యారంటీల పథకాలు అర్హులైన ప్రతి లబ్దిదారుడికి అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు జిరాక్స్ కాపీలను జతపరచాలని, ప్రజల నుండి తీసుకున్న ప్రతి దరఖాస్తుకు రశీదు అందజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. దరఖాస్తులను నిశితంగా పరిశీలన చేయాలని, పూరించని ఖాళీలుంటే సమాచారం తెలుసుకుని పూరించాలని సూచించారు. కౌంటర్లు అన్నింటిని తిరిగి, కౌంటర్లలో సిబ్బంది పనితీరును, రిజి స్టర్లను దరఖాస్తులను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, టెంటు , కుర్చీలు ఏర్పాటు చేయాలనీ అధికారులకు, సిబ్బందికి సూచించారు.దరఖాస్తులను అధికారులు జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు.గట్టు స్పెషల్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం డిప్యూటీ తాసిల్దార్ రవికుమార్ పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ఊట్కూర్ : పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని మల్లేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన గ్రామ పంచా యతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు మహాలక్ష్మి రైతు భరోసా ఇంద్రమ్మ ఇల్లు గృహ జ్యోతి రాజీవ్ ఆరోగ్యశ్రీ తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఎన్నికల అప్పుడు చెప్పిన హామీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా వెంటనే రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని, రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలు పెంచడం జరిగిందన్నారు. ప్రభుత్వం దరఖాస్తు పత్రాలను ప్రతి లబ్ధిదారికి అందే విధంగా జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు ప్రజలు ఎలాంటి ఆందోళన గురికారాదని ప్రతి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు గ్రామంలో ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతాయన్నారు గ్రామంలో అందరూ కలిసిమెలిసి అభివృద్ధి పనులు చేసుకోవాలని సూచించారు ప్రజల ఆశీర్వాదాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిందన్నారు ఇచ్చిన హామీలన్నీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తప్పకుండా అమలు చేస్తామన్నారు తన గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మల్లేపల్లి గ్రామ పెద్దలు గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకొచ్చారు వీటికి స్పందించి ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంటనే రోడ్డు పనులు ప్రారంభం చేయాలని వీటి కోసం తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు మల్లే పల్లి గేట్ దగ్గర విద్యార్థులకు ప్రయాణికులకు త్రాగునీటి ఎద్దడి ఏర్పడిందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు ఎమ్మెల్యే వీటికి స్పందించి వెంటనే బోరు వెయ్యాలని వీటికి గాను మోటారు ఇప్పిస్తానన్నారు అంగన్వాడి సెంటర్ లకు సొంత భవనాలు కరువయ్యాయని శిథిలావస్థలో ఉన్న పాత పాఠశాల భవన0 లో అంగన్వాడి సెంటర్ లు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. త్వరలో అంగన్వాడీ సొంత భవనాల మంజూరు కోసం కృషి చేస్తామన్నారు. గ్రామ సమీపంలో బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరగా బ్రిడ్జి నిర్మాణం కోసం కాంట్రాక్ట్ తో మాట్లాడి త్వరలో పనులు ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌గౌడ్ , స్థానిక సర్పంచ్ మాణిక్యమ్మ , ఉప సర్పంచ్ , ఎంపీడీవో రమేష్ కుమార్ , పులి మామిడి సర్పంచ్ సురయ్య గౌడ్‌తో పాటు గ్రామస్తులు కథలప్ప ధర్మ రాజు కాంగ్రెస్ మండల నాయకులు విఘ్నేశ్వర్ రెడ్డి లింగం కో క్కు శంకర్ మల్లెపల్లి అశోక్ రవి కుమార్ కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ రెహమాన్. ఎల్కోటి జనార్దన్ రెడ్డి బస్వరాజ్ గౌడ్ మోహన్ రెడ్డి మహమ్మద్ హుస్సేన్ (పొర్ల) పులిమామిడి గ్రామ కాంగ్రెస్ నాయకులునరేష్ , ఊట్కూర్ మాజీ ఉప సర్పంచ్ ఖాజా తోపాటు గ్రామస్తులు, అభిమానులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల పట్ల ..
అప్రమత్తంగా ఉండాలి : ఏఎస్ఐ శ్రీదేవి



ఊట్కూర్ : విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ శ్రీదేవి అన్నారు. మంగళవారం మండలంలోని పులి మమిడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, అమ్మాయిలను వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలు తదితర విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు స్కూలుకు వచ్చి పోయే సమయంలో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు అలాగే స్కూళ్లలో, ఊరికి వెళ్లే సమయంలో ఎవరైనా ర్యాగింగ్ పాల్పడితే చట్ట ప్రకారం కఠిన తీసుకుంటామని హెచ్చరించారు. బస్టాప్ లో ఇంటికి వెళ్లే సమయాలలో మరియు నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లూ అయితే వెంటనే జిల్లా షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670398 లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే అమ్మాయిలని వేధింపులకు గురి చేసిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లు అయితే వెంటనే షీ టీం పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఏటువంటి విషయాలు ఉన్న తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థినిలు నేటి కాలంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైంది చాలామంది సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృధా చేసుకోవడం జరుగుతుంది. సమయని వృథా చేయకుండా చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుండే చదువుపై శ్రద్ధ కనబరచాలి. విద్యార్థులు పాజిటివ్ ఆలోచనతో జీవితంపై ఉన్నతమైన లక్ష్యం ఏర్పరచుకుని ఏదైనా ఉద్యోగం సాధిస్తామని టార్గెట్ పెట్టుకొని చదివి ఉద్యోగం సాధించి మీ తల్లిదండ్రులకు సమాజానికి పేరు తీసుకురా వాలన్నారు. మిమ్మల్ని చదివించడానికి తల్లి దండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకుని చదువుపై శ్రద్ధ వహించాలని ఉన్నత లక్ష్యాలను ఎంచు కొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, షి టీం పోలీసులు బలరాజ్, సమిన, లయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెటీరియల్ అందజేత



గట్టు : మండల కేంద్రంలోని సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు డాక్టర్ కోర్స్ ఇంజినీరింగ్ చేయాలనే ఉద్దేశంతో రాష్ట్రంలోని విద్యలో వెనుకబడిన ప్రాంతమైన గట్టు మండలానికి నీట్, జేఈఈ కోచింగ్ ఇవ్వాలని ఉద్దేశంతో సీఈవో కాలేజ్ మంజూరు చేశారు. అందులో భాగంగానే ఒక్కొ విద్యార్థికి 20వేల నీట్, జేఈఈ మెటీరియల్ చదువుకొనుటకై విద్యార్థులకు అందించారు . మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం చదువుతున్న మొత్తం180 మంది విద్యార్థులకు మెటీరియల్స్‌ను కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ వాణి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి నీట్, జేఈఈ ర్యాంకులు సాధించాలని అన్నారు. అంతేకాకుండా మీ తల్లిదండ్రులు ,పాఠశాలకు పేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో ఆమెతో పాటు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- జెడ్పీ చైర్ పర్సన్ సరిత


మల్దకల్‌లో

మల్దకల్ : మండలంలోని కుర్తిర్వాల్ చెరువు గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు.. ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం తలపెట్టిన 6 గ్యారంటీ పథకాలు అర్హులైన ప్రతి కుటు ంబానికి అందిస్తామన్నారు. అభయహస్తం కొలువుదీరిన 48 గంటలలోనే తెలంగాణ ఆడ్డ బిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ. 10 లక్షల వైద్య సాయం గ్యారంటీలను అమలు చేశామని, మహాలక్ష్మి రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరి స్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అల్వాల రాజశేఖరరెడ్డి, సద్దనోముపల్లి గోపాల్, మల్దకల్ ఎంపీటీసీ తిమ్మప్ప, అక్షర ఆనంద్, గ్రామనాయకులు భగవంతు,శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, అశోక్, బల రాముడు, గోవింద్, ఆనందరాజు పాల్గొన్నారు.



ధరూర్‌లో..

మేకల సోంపల్లి, దాసరిపల్లిలలో..

మల్దకల్ మండలంలోని మేకల సోంపల్లి, దాసరిపల్లి, కుర్తిరావుల చెరువు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలో మల్దకల్ ఎంపీపీ వై.రాజారెడ్డి, జెడ్పీటీసీ వై.ప్రభాకర్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వై. రాజారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ప్రజలకు సంక్షేమం కోసం తలపెట్టిన 6 గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు . అభయహస్తం కొలువుదీరిన 48 గంటలలోనే తెలంగాణ ఆడ్డబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10 లక్షల వైద్యసాయం గ్యారంటీలను అమలు చేస్తున్నందున, మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిం చేందుకు అధికారులు కంకణ బద్దులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల ఎమ్మార్ హరికృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ సురేష్ బాబు, ఎంపీడీఓ జి. కృష్ణయ్య ఎంపీఓ ప్రవీణ్ కుమార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఆర్ఐ నాగిరెడ్డి, ఆయా శాఖల అధికారులు, బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ రామేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహ రెడ్డి, బుచ్చన్నగౌడ్, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ధరూర్ : గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూత నంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం తలపెట్టిన 6 గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతికుటుంబానికి అందిస్తామన్నారు. అభయహస్తం కొలువు దీరిన 48 గంటలలోనే తెలంగాణ ఆడ్డబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10 లక్షల వైద్య సాయం గ్యారంటీలను అమలు చేశామని, మహాలక్ష్మి రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బండ్ల లక్ష్మీదేవి, ఎంపిపి నజ్మునిస బేగం, సర్పంచ్ పద్మమ్మఉప సర్పంచ్ సవారన్న, శ్రీకాంత్ రెడ్డి, జాకీర్,కుర్వ శ్రీనివాసులు, రాజారెడ్డి, ఎంపీటీసీ దౌలన్న, రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కర్రెన్న, మాజీ ఎంపీటీసీ దుబ్బన్న, ఎంటికల హన్మంతు, నాగన్న,మధుసూదన్ తది తరులు ఉన్నారు.

కొనసాగుతున్న ప్రజా పాలన

అలంపూర్ : అలంపూర్ మండలంలోని అలంపూర్ పట్టణం, భీమవరం, బుక్కాపురం గ్రామంలో మంగళవారం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కొనసాగింది. భీమవరం గ్రామంలో అభయ హస్తం దరఖాస్తులు 563, ఇతర దరఖాస్తులు 152, బుక్కాపురం గ్రామంలో అభయ హస్తం దరఖాస్తులు 486, ఇతర దరఖాస్తులు 139, అలంపూర్ పట్టణ పరిధిలోని మూడవ వార్డులో అభయహస్తం దరఖాస్తులు 291, ఇతర దరఖాస్తులు 40, నాలుగవ వార్డులో అభయహస్తం దరఖాస్తులు 355, ఇతర దరఖాస్తులు 29 దరఖాస్తులను అధికారులు ప్రజల నుంచి స్వీకరించారు. ఈ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ నరసయ్య, భీమవరం, బుక్కాపురం గ్రామాలో ఎంపీఓ చంద్రకళ హాజరై దరఖాస్తులను స్వీకరించారు.

కొనసాగుతున్న 'ప్రజాపాలన'

ఉండవల్లి : ప్రజాపాలన గ్రామసభల్లో సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలని అల్లంపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే విజయుడు అన్నారు.మంగళవారం మానవపాడు మండలంలోని బోరవెల్లి, జల్లాపురం, ఉండవల్లి మండలంలోని బూడిదిపాడు, జల్లాపురం గ్రామాల్లో ప్రజాపాలన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్పె షల్ అధికారి నాగేంద్రం ఎంపీడీవో రమణారావు, స్పెషల్ అధికారి జగన్మోహన్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శులు ఉపాధి సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ఊట్కూర్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మండలంలోని చిన్నపొర్ల, పెద్ద పొర్ల, తిప్రస్‌పల్లి గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమంలో మక్తల్ నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారి నుంచి దరఖాస్తు స్వీకరించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. పెద్దపొర్ల గ్రామంలో ప్రజా పాలన సందర్భంగా ఏర్పాటు చేసిన సౌకర్యాలపై ఆయన హర్ష వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ అశోక్ గౌడ్, ప్రత్యేక అధికారులు రమేష్ కుమార్ , నిర్మల , శివ, శ్రీనివాస్, గణేష్‌రెడ్డి , పులిమామిడి సర్పంచ్ సూరయ్యగౌడ్ ,ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ మండల నాయకులు , విఘ్నేశ్వర్‌రెడ్డి , కో క్కు శంకర్ లింగం, రవికుమార్, మల్లేపల్లి అశోక్ , మోహన్‌రెడ్డి , జలాల్, మల్లేపల్లి ధర్మ రాజు , కథలప్ప, మహమ్మద్ హుస్సేన్ (పొర్ల), ప్రశాంత్,అభిమానులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

మరికల్ : మరికల్ మండలంలోని ఎక్లాస్‌పూర్, ఇబ్రాహీం పట్నం , గ్రామాలలో ప్రజల నుంచి అభయ హస్తం, ప్రజాపాలన దరఖాస్తులను అధికారులకు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజాపాలనను సద్విని యోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో ఉప తహసీల్దార్ లతారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ గోపాల్‌రావు, ఆర్ఐ సుధాకర్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, పంచాయతీ సెక్యూరిటీ లు, అంగన్‌వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయ కులు సత్యనారాయణ, జనార్దన్, శ్రీనివాసులు,చిన్నరాములు, ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రజా పాలనతో...ప్రజలకు భరోసా..


అలంపూర్‌లో..



మరికల్‌లో..



వాల్‌పోస్టర్ల విడుదల

నారాయణపేటటౌన్: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 5వ తరగతి లో ప్రవేశాల కోసం 2024 లో నిర్వహిస్తున్న ఉమ్మడి ప్రవేశ పరీక్షకు సంబంధించిన ప్రచార పోస్టర్లను మంగళ వారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష విడుదల చేశారు. ఈ పరీక్షను 2024-25 విద్యాసంవత్సరానికి గాను అన్ని గురుకులాల్లో అనగా 5వ తరగతి ప్రవేశానికి తేది11-2-2024 రోజున ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం1 గంటల వరకు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కొన్ని ప్రత్యేక కేంద్రాలలో ఈ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల జిల్లా సమన్వయ కర్త దేవ సేన తెలిపారు. ఈ పరీక్ష ఓ ఎం ఆర్ ఆదారిత పరీక్ష అని దీనిలో 100 మార్కుల గాను బహుళైచ్చిక ప్రశ్నలను ఇస్తారని పేర్కొన్నారు. ఈ ప్రవేశ పరీక్ష కు ఈ నెల 6 లోపు విద్యార్థులు ఆన్లైన్ లో సంబంధిత వెబ్‌సైట్ లలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

దరఖాస్తులను పరిశీలించాలి

- అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్



నారాయణపటటౌన్ : ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని సజ్జనాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులను స్వీకరించి రసీదు అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అనంతరం ఎంపీపీ స్కూల్ తనిఖీ చేసి ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం, మరుగుదొడ్లు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఉపాధ్యా యులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు.

డీఎంహెచ్‌ఓ ఛాంబర్ ప్రారంభం



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం ఎక్స్ రోడ్ దగ్గర గల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన డీఎం అండ్ హెచ్‌ఓఛాంబర్‌ను మంగళ వారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో ఉన్న మెడిసిన్‌లను చూసి వాటిని ప్రత్యేక గదిలో నిల్వ చేయాలని అధికారులకు సూచించారు. కార్యాలయంలో గదుల కొరత ఉందని, కొన్ని రకాల మెడిసిన్‌లను గదుల్లో ఉంచితే వాసన వ్యాపించడం తో ఇబ్బంది కల్గుతుందని కార్యాలయ సిబ్బంది కలెక్టర్‌కు తెలిపారు. అయితే పై అంతస్థు లోని గదుల్లో నిల్వ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎం హెచ్‌ఓ సౌభాగ్యలక్ష్మి, డిప్యూటీ డీఎం హెచ్‌ఓ డాక్టర్ శైలజ, కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కమలహాసన్‌రెడ్డిని కలిసిన మునిచంద్రగౌడ్



గట్టు : తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ డైరెక్టర్, ఐపీఎస్ కమలహాసన్ రెడ్డిని హైదరాబాద్‌లో తన చాంబర్లో మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు మండల గౌడ్ సంఘం గౌరవ అధ్యక్షుడు ముని చంద్ర గౌడ్ తనకున్న పాత జ్ఞాపకాలు గుర్తు చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణ పేట
బుధవారం | జనవరి 03,2024 | www.navatelangana.com

ఉప ముఖ్యమంత్రిని కలిసిన రాఘవేందర్

నవతెలంగాణ- మరికల్



పట్టణానికి చెందిన కురువ మదాసి రఘు (రాఘవేందర్) మంగళవారం హైదరాబాదులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాఘవేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్ర మార్క ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందే విధంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. 6 గ్యారంటీలను కచ్చితంగా ప్రభుత్వం అమలు చేస్తదని అన్నారు.

ప్రజాపాలనలో శాంతిభద్రతలకు పోలీస్ శాఖ సిబ్బంది కరువు

నవతెలంగాణ - ఉప్పునుంతల



ఉప్పునుంతల మండలం పరిధిలో సిబి తాండ గ్రామపంచాయతీలో మంగళవారం ఏర్పాటుచేసిన అభయహస్తం ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న సమయంలో ఎంపీఓ ముందే సర్పంచి తో అదే గ్రామానికి చెందిన గ్రామస్థుడు వాగ్వాదం చేశారు. కాసేపు ఆందోళన పరిస్థితి ఏర్పడింది అక్కడే ఉన్న ఎంపీఓ తల పట్టుకోని కూర్చొని ఉన్నారు. కార్యక్రమం వద్దాలేని పోలీసు శాఖ సిబ్బంది, ఎస్సైకి సమాచారం ఇచ్చిన విలేకరి, స్పందించిన ఎస్సై వెంటనే సిబ్బందిని ఏర్పాటు చేశారు. గ్రామాలలో జరిగే ప్రజాపాలన కార్యక్రమానికి గ్రామస్తులు ఒకే వేదిక దగ్గరికి వస్తూ సమస్యలు లేవనెత్తుతూ వాగ్వాదానికి దిగుతూ వివాదం సృష్టిస్తుంటారు. పోలీస్ శాఖ సంబంధిత అధికారులు శాంతి భద్రతలు కాపాడి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుకుంటున్నారు.

ఉమ్మడి జిల్లాలో చలి పంజా


- రికార్డు స్థాయిలో పగటి ఉష్ణోగ్రతలు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

ఉమ్మడి జిల్లాలో తెల్లవారుజామున ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సాయంత్రం పూట చలిగాలులో వీస్తుండడంతో చిన్నారులు ముసలివారు జ్వరాల బారిన పడుతున్నారు. చిన్నపిల్లలు వృద్ధులు చలి తీవ్రతకు గజగజ వణుకుతున్నారు. ప్రధాన రహదారులపై పొగ మంచం ఉండడంతో లైట్లు వేసుకొని వెళ్తున్నారు. పొగ మంచు వల్ల వాహనాలు వెళ్తుంటే వైపర్ వేసుకొని వెళ్లినా కూడా పొగ మంచుతో ముందుగా వచ్చే వాహనాలు కనబడడం లేదు అలాగే పొగ మంచు వల్ల ఎదురుగా వస్తున్న వాహనాలు అతి దగ్గరకు వచ్చినా కూడా కనబడడం లేదు అతి జాగ్రత్తగా వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రజలు ఉదయం సాయంత్రం వేళలో మంటలు కాచుకున్న కూడా చలి మాత్రం తగ్గడం లేదు అలాగే ప్రధాన రోడ్డు ఇరువైపులా ఉన్న వ్యవసాయ పొలాలకు ప్రజలు తమ పనులకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామాలు పట్టణాలు అనే తేడా లేకుండా రికార్డు స్థాయిలో అతి తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి చలి తీవ్రత మరి ఎక్కువగా ఉంది



ఉమ్మడి జిల్లాలో ప్రజలు చలి తీవ్రతకు ఇబ్బందులు పడుతున్నారు. పల్లెల్లో ఉష్ణోగ్రతలు తారాస్థాయికి పడిపోయాయి సూర్యోదయమైనప్పటి నుండి పది గంటల తర్వాత కూడా పొగ మంచు వీడడం లేదు ఉదయం పూట చలి నుంచి బయటికి జనం వెళ్లాలంటే కూడా జంకుతున్నారు.



డిఫిబ్రిలేటర్ కార్డియాక్ పేషెంట్ల పాలిట సంజీవని

- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్



కందనూలు : నాగర్ కర్నూల్: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం లో జిల్లా లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు ఆటోమేటెడ్ ఎక్స్టర్నల్ డిఫిబ్రిలేటర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్ గారు మాట్లాడుతూ.. మరణాలకు దారితీసే ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్‌ల ఉదంతాలు పెరుగుతూనే ఉన్నందున, నిపుణులు కార్డియోపల్మోనరీ రిసిసిటేషన్ చేయడంలో మరియు ఆటోమేటెడ్ ఎక్స్టర్నల్ డిఫిబ్రిలేటర్ పరికరాలను జిల్లా లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరికరాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని ఉపయోగించడంలో వైద్య అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని సాధారణ ప్రజలకు అత్యవసర సమయంలో వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని సరైన మార్గదర్శకత్వంలో పరికరాలను ఉపయోగించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ట్రైనర్ హేమప్రసాద్ ఆటోమేటెడ్ ఎక్స్టర్నల్ డిఫిబ్రిలేటర్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డా.రవి నాయక్, డా.కృష్ణ మోహన్, డా.ప్రదీప్, రేనయ్య , విజయకుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉపాధి ఉన్నప్పుడే సాధికారత సాధ్యం...

- గత 18 సంవత్సరాలుగా సత్యాసాయి ఉచిత ఉపాధి శిక్షణలు....
- శ్రీసాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు మురళి.

కందనూలు : మహిళలు సమాజంలో సాధికారత సాధించుటకు స్వయం ఉపాధి రంగాల్లో ముందుండాలని,మహిళలు ఆదిశగా పయనించాలని శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ గౌరవాధ్యక్షులు హకీం మురళి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని భగవాన్ శ్రీ సత్యసాయి మందిరంలో ఇటీవల 50 రోజులుగా ఉపాధి శిక్షణ అనంతరంఈరోజు మహిళలకు శిక్షణ ధ్రువపత్రాలు అందజేశారు.నాగర్ కర్నూల్ జిల్లాలో సత్యసాయిసేవాసంస్థ ద్వారా గత18 సంవత్సరాలుగా మహిళలకు వివిధ రంగాల్లో ఉపాధి శిక్షణలు,విద్య,వైద్య , ఆధ్యాత్మిక,సామాజిక, రంగాలలో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.51 మంది మహిళలకు ఉచితంగా మహిళా టైలరింగ్,మగ్గం వర్క్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణను మహిళా శిక్షకురాలుచే ప్రత్యేకంగా శిక్షణలు పొందినట్లు ఆయన తెలిపారు. సత్యసాయి స్కిల్ డెవలప్మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ మాధవిలత జిల్లామహిళ కోఆర్డినేటర్ నాగజ్యోతి,జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు గుబ్బ శంకరయ్య,సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్,ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య సభ్యులు వి.బాలకృష్ణ, మహిళలు శిక్షకురాలు కే.సుమలత,జిల్లా మహిళా ఇన్చార్జ్ ఏం.సువర్ణ,ఇందిరమ్మ, కౌన్సిలర్ లలిత,సాయి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి పై దాడి.. కేసు నమోదు..

నవ తెలంగాణ వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని అజలాపూర్ గ్రామానికి చెందిన గునుగంటి శంకర్ పై గునుగంటి చంద్రయ్య , అతని కుటుంబ సభ్యులు దాడి చేశారని శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వెల్దండ ఎస్సై శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. చంద్రయ్య కుటుంబ సభ్యులు శంకర్ పై దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని , కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

గ్రామస్తుడిని పరామర్శించిన జెడ్పిటిసి

- ఆర్థిక సహాయం అందజేత..

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన నీరేటి రాములు అనారోగ్యంతో బాధపడుతూ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు శాంత మూర్తి తెలిపారు.మంగళవారం నాడు మదనాపురం మండల జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ నాయకులతో కలిసి నీరెటి రాములును పరామర్శించారు.చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్న అనంతరం ఐదు వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు.వీరి వెంట మండల ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి,నాయకులు ఎద్దుల లక్ష్మన్న, బ్రహ్మయ్య చారి తదితరులు ఉన్నారు.

వీధి దీపాలు పూర్తిస్థాయిలోవెలిగించాలని వినతి

ఊట్కూర్ : మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో వీధి దీపాలు పూర్తి స్థాయిలో వెలగడం లేదని తక్షణమే పూర్తి స్థాయిలో వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతి కార్యదర్శి మంజులకు టీపీవీ జిల్లా సమన్వయకర్త మహేష్ గౌడ్, భాజపా 11వ బూత్ కమిటీ అధ్యక్షుడు సి అశోక్ కుమార్,రాజా గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం సమర్పింపిచారు. గత రెండు నెలలుగా వివేకానంద చౌరస్తా నుంచి ప్రధాన రహదారి పైన వీధి దీపాలు వెలగక రాత్రి సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. గ్రామానికి ఆనుకొని చెరువు కట్ట ఉండడంతో పాటు పిచ్చి మొక్కలు పెరిగి విషపురుగులు సంచరిస్తున్నాయని ఈ విషపురుగులు ఎప్పుడు ఎవరికి ఏ రకంగా హాని తలపడతాయోనని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యుత్ శాఖ సమన్వయంతో గ్రామంలో వీధి దీపాలు పూర్తిస్థాయిలో వెలిగేవిధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.లేదంటే కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వారు పేర్కొన్నారు.

జన్మదిన వేడుకల్లో ధ్యాప నిఖిల్ రెడ్డి..

నవతెలంగాణ - ఊరుకొండ



ఊర్కొండ మండలంలోని రేవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రొడ్డ బంగారు కుమారుడి మొదటి జన్మదిన వేడు కల్లో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి సహచర కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొనీ చిరంజీవి రొడ్డ విక్రాంత్ ను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయుబ్ పాష మరియు కాంగ్రెస్ నాయకులు మనోహర్ రెడ్డి, గెలవలయ్య తారకేశ్, ఫరీద్, ఖలీల్ అహ్మద్, వెంకటయ్య మాదవులు, శాంతయ్య జంగయ్య,వెంకటయ్య, పరుశరాములు, ఆది, అర్జున్ రెడ్డి, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల పేరుతో అక్రమ ఇసుక డంపింగ్

- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొత్త రవీందర్ రావు

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం పరిధిలో మొల్గర గ్రామ శివారు దుందిబి వాగు నుండి ఇసుక ప్రభుత్వ అనుమతుల పేరు మీద కలెక్టర్ గారితో ప్రొసిడింగ్ తో ఇసుక హిటాచి ద్వారా లోడు చేస్తు టిప్పర్ల ద్వారా తరలించడం జరుగుతుంది ప్రతిరోజు టిప్పర్ ద్వారా తీసుకుపోతున్న ఇసుక గ్రామ శివారులో డంపు చేసి ట్రాక్టర్ల ద్వారా విక్రయించడం జరుగుతుంది గతంలో ప్రభుత్వము అభివృద్ధి పనుల కొరకు ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తే ఎమ్మెల్యే ఇసుక వ్యాపారం చేస్తుండని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పైన ప్రెస్ మీట్ లో ఎన్నోసార్లు కాంగ్రెస్ నాయకులు విమర్శించడం జరిగింది అప్పుడు విమర్శించిన అందులోని కొంత మంది నాయకులు అక్కడ ఇసుక డంపు మనమే చేపిస్తున్నాం వదిలేయండి అని చెప్పి అక్కడ ఆపిన ప్రజలను ఆదేశించడం జరిగింది మంగళవారం డంపింగ్ చేపిస్తూ రాత్రిపూట ట్రాక్టర్లకు ఎత్తిచడం జరుగుతుంది ప్రతిరోజు ఎన్ని కుబీకు మీటర్ల ఇసుక తీయాల్నో అన్ని తీయకుండా ఐదు టిప్పర్లు ఇసుక తరలించడానికి అనుమతి ఉంటే రోజు 8 నుండి 10 దగ్గర హిటాచి ద్వారా లోడు చేసి తరలించడం జరుగుతుంది మంగళవారం మధ్యాహ్నం ఉప్పునుంతల శివారులో టిప్పర్ల ద్వారా ఒక కలములో ఇసుక డంపు చేయడం జరిగింది మధ్యలో డప్పు చేసి అమ్ముతున్నారు అని ఈ విషయం గురించి రెండు రోజుల క్రితం ఎమ్మార్వో దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది అధికారులు శ్రద్ధ వహించి అనుమతుల పేరుమీద అక్రమ ఇసుక తరలించకుండా చర్య తీసుకోవాలని కోరుచున్నాము చర్య తీసుకొనకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడం జరుగుతుంది ప్రభుత్వం మంజూరు చేసిన పనులకు ఇసుక తరలిస్తే ఇందులో ఎవరికి ఏమాత్రం ఇబ్బంది లేదు అభివృద్ధి పనులు జరగాలంటే ఇసుక అవసరం కనుక ఇసుక డంపు చేస్తే చర్య తీసుకునే విధంగా చూడాలని ఒక ప్రకటనలో కోరారు.

నేటి నుంచి పోలీసుల స్పెషల్ డ్రైవ్ ప్రారంభం..

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.. కేసులు.
- ఎస్సై డి.లెనిన్.

నవతెలంగాణ - ఊరుకొండ



జిల్లా ఎస్పీ ఆదేశానుసారం బుధవారం నుంచి పోలీస్ స్టేషన్ ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ ప్రారంభించడం జరుగుతుందని.. నిబం ధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసు కోవడంతోపాటు కేసులు నమోదు చేస్తామని.. ప్రతి ఒక్కరు నియమ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్సై డీ.లెనిన్ అన్నారు. మంగళవారం ఎస్సై విలేకరులతో మాట్లాడుతూ..ప్రతి పోలీస్ స్టేషన్ ఏరియా లో స్పెషల్ డ్రైవ్ పెట్టి వెహికల్ చెకింగ్ చేస్తామని తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపేవారిని గుర్తించి అట్టి వాహనలు సీజ్ చేసి వారిపైన కఠినమైన చర్యలు తీసుకోనబడుననీ తెలిపారు. చిన్న పిల్లలు వాహనాలు నడిపిన మరియు వారికి వాహనాలు ఇచ్చిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.డ్రైవింగ్ లైసెన్సు లేకుండా, త్రిబూల్ రైడింగ్, రాంగ్ రూట్ వాహనాలు నడిపిన వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అతి వేగాన్ని అదుపుచేయడంకోసం స్పీడ్ గన్ లను (కల్వకుర్తి, ఆచంపేట, నాగర్ కుర్నూల్) ఏరియాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, సగం నెంబర్ వున్న వాహనాలు మరియు సరైన నెంబర్ లేనటువంటి వాహనాలను గుర్తించి అట్టి వాహనాలను సీజ్ చేసి యాజమానుల పైన తెగిన కేసులు నమోదు చేస్తామని సూచించారు.

ఎస్కార్ట్ ను తిరస్కరించడం హర్షదాయకం..

- ప్రజల కోసం పనిచేసే నాయకుడు అనిరుద్ రెడ్డి.
- కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి.

నవతెలంగాణ - ఊరుకొండ

ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తనకు ఎస్కార్ట్ వద్దని పోలీస్ ఉన్నతాధికారులకు జడ్చర్ల శాసనసభ్యులు.. ప్రజల కోసం పరితపించే నాయకుడు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఎస్కార్ట్ ను తిరస్కరించడం హర్షదాయకమని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాదారం సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ.. పోలీస్ సేవలను సామాన్య ప్రజలసేవలకు ఉపయోగించండి అంటూ డిఐజి గారిని మరియు ఎస్పీ, అడిషనల్ ఎస్పీ గార్లను కలిసి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వినతి పత్రం సమర్పించడం అభినందనీయమని అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తాను ఎక్కడికి వెళ్లినా పోలీసు వాహనాలు ఎస్కార్ట్ గా వస్తున్నాయని.. సామాన్య ప్రజలకు పోలీసుల సేవలు ఎంతో అవసరం ఉందని తన వాహనం ముందు ఎస్కార్ట్ గా పోలీసులు కేటాయించే సమయాన్ని ప్రజల సమస్యలు పరిష్కరించడంలో, ప్రజలకు శాంతిభద్రతలు కల్పించడంలో వినియోగించాలని ఎమ్మెల్యే కోరడం సేవా గుణానికి నిదర్శనమని నిఖిల్ రెడ్డి అన్నారు. పోలీస్ డిపార్ట్మెంట్లో డిమాండ్ కు తగ్గ సిబ్బంది లేనందున తన కోసం ఎస్సైలను, పోలీసులను ఎస్కార్ట్ వాహనాలను ఇకముందు వాడొద్దని



ఎమ్మెల్యే కోరడం సంచలనాత్మక నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. అహర్నిశలు జనం కోసం పనిచేసే నాయకుడు.. ప్రజాసేవే ప్రధానమని భావించే నాయకుడు జనంపల్లి అనిరుద్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా రావడం మా అదృష్టమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

పాలమూరు విశ్వవిద్యాలయ అధ్యాపకుడికి డాక్టరేట్

- చెలిమిళ్ల నివాసి సిరిగిరి గురుస్వామి



నవతెలంగాణ పెబ్బేరు

పాలమూరు విశ్వవిద్యాలయంలో జంతు శాస్త్ర విభాగంలో గత దశాబ్ద కాలంగా అధ్యాపకుడిగా సేవలందిస్తున్న సిరిగిరి గురుస్వామికి డాక్టరేట్ పట్టా ప్రకటిస్తున్నట్లు ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల నియంత్రణధికారి ఒక అధికార ప్రకటనలో పేర్కొన్నారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పరిధిలోని చెలిమిల్ల గ్రామానికి చెందిన కడు నిరుపేద కుటుంబంలో సిరిగిరి మునెమ్మ భీమయ్య రెండవ కుమారుడుగా సిరిగిరి గురుస్వామి జన్మించాడు. మంచి చదువరి అయినా గురుస్వామి స్వయం పట్టుదలతో బీదరికాన్ని జయించడం జరిగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి జంతుశాస్త్రంలో, ఎంఎస్సితో, బీఈడీ పట్టాను సాధించడం జరిగింది. ఉన్నత విద్య బోధనకు కావలసిన సెట్ అర్హతను సాధించాడు. పాలమూరు విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులునిర్వహిస్తున్నాడు. బోధనతో పాటు యూనివర్సిటీ కి సంబంధించి వివిధ అదనపు బాధ్యతలు నిర్వహించాడు. జంతు శాస్త్రంలో విభాగదిపతిగా పనిచేశారు. జంతుశాస్త్ర విద్యార్థులకు వ్యవసాయ కీటక శాస్త్రాన్ని బోధిస్తూ వ్యవసాయ రంగంపై, పరాని కీటకాల నివారణపై అవగాహన పెంపొందిస్తున్నారు. డైవర్సిటీ అండ్ ఎకాలజీ ఆఫ్ స్పైడర్ పాన ఇన్ డిఫరెంట్ ఆగ్రో ఎకో సిస్టమ్స్ ఆఫ్ మహబూబ్ నగర్ తెలంగాణ అనే అంశంపై విస్తృత పరిశోధన చేసినందుగాను ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జంతుశాస్త్ర విభాగం ఉండే డాక్టరేట్ పట్టా లభించింది. జంతు శాస్త్ర విభాగధిపతి ఆచార్య మాధవి పర్యవేక్షణలో గురు స్వామి పీహెచ్ డి పరిశోధన చేశాడు. ఇతడు జాతీయ, అంతర్జాతీయ సదస్సులో పలు పరిశోధన పత్రాలను సమర్పించి విద్యారంగా నిపుణులచే ప్రశంస అందుకున్నాడు. తనకు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా వీసి రిజిస్టర్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించాడు. గురుస్వామి భవిష్యత్తులో మరిన్ని పరిశోధన పత్రాలు రూపొందించి ఉత్తమ అధ్యాపకుడిగా ఎదగాలని వీజీ రిజిస్టర్, ఓఎస్డి అధ్యాపకులు అభినందించారు.

విద్యుత్ షాక్ తో యువకుడు మృతి..

- పలువురికి గాయాలు..

నవతెలంగాణ వెల్దండ

వెల్దండ ఉమ్మడి మండల పరిధిలోని జూపల్లి గ్రామ శివారులో మంగళవారం జరిగిన విద్యుత్ ప్రమాదంలో వెల్దండ మండల కేంద్రానికి చెందిన మల్లేపల్లి బాల్ రాజ్ (27) మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దండ మండల కేంద్రానికి చెందిన మల్లేపల్లి బాల్ రాజ్ గత కొన్ని రోజులుగా నాగర్ కర్నూల్ కు చెందిన కాంట్రాక్టర్ వద్ద ఓ కంపెనీకి చెందిన ఇంటర్నెట్ కేబుల్ ఫైబర్ వైర్లు లాగేందుకు కూలి పనికి వెళ్తున్నాడు. రోజు మాదిరిగానే మంగళవారం దండ గ్రామానికి చెందిన మరో ముగ్గురు గోరటి సుధాకర్ , అహరి ప్రవీణ్, ఎద్దులపల్లి రమేష్ లను తనతో పాటు కూలి పనులకు తీసుకువెళ్లాడు. లింగారెడ్డిపల్లి నుండి జూపల్లి రోడ్డు మార్గంలో ఇంటర్నెట్ ఫైబర్ లాగేందుకు విద్యుత్ స్తంభాలు దూరం దూరంగా ఉండటంతో విద్యుత్ స్తంభాల మధ్యన స్తంభాలు ఏర్పాటు చేసే విధంగా ఇంటర్నెట్ కంపెనీవారు మార్కింగ్ ఇచ్చారు. మార్కింగ్ ప్రకారం పనులు చేస్తున్న బాలరాజ్ తో పాటు మరో ముగ్గురికి స్తంభం ఎత్తగానే పైనున్న ఎల్టి వైర్లు తగలడంతో ఒకసారిగా విద్యుత్ ప్రమాదానికి గురయ్యారు. దీంతో బాలరాజు అక్కడికక్కడే మృతి చెందగా సుధాకర్ కు తీవ్ర గాయాలు , ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి. గాయాలను వీరిని కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. మృతి చెందిన బాలరాజ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చంద్ర బాల్ రాజ్ కు భార్య భాగ్యలక్ష్మి , 5 సంవత్సరాల కూతురు ఉన్నట్లు సమాచారం. బాలరాజు గత ఏడు సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మితో కులాంతర వివాహం చేసుకున్నట్లు సమాచారం.

ప్రజల ముఖంలో సంతోషాన్ని నింపాలి : కలెక్టర్

- జిల్లా కలెక్టర్ తేజస్ నందు లల్ పవర్

నవతెలంగాణ - వనపర్తి రూరల్

నూతన సంవత్సరంలో జిల్లా ప్రజల సమస్యల పరిష్కరించి వారి ముఖంలో సంతోషాన్ని నింపాలని అన్ని శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ తేజస్వందులాల్ పవర్ సూచించారు మంగళవారం నాడు కలెక్టరేట్ లో ప్రజావాణి హాల్లో జిల్లా అధికారులతో సమావేశమై ఆయన అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు 2024 సంవత్సరంలో అధికారులు వారి సిబ్బంది అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అనుకున్న పదోన్నతులు బదిలీలు జరగాలని కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలం మారుతోందని మారుతున్న సాంకేతిక యుగంలో అధికారులు సైతం తమ నైపుణ్యాన్ని పెంచుకొని ప్రజల సమస్యలు పరిష్కరించి వారి ముఖాలలో సంతోషాల నింపాలని అప్పుడే మనం చేస్తున్నటువంటి ఉద్యోగానికి సార్థకత ఉంటుందని ఆయన అన్నారు ప్రభుత్వం ద్వారా అమలు చేసేటటువంటి అన్ని సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రజలకు చివరి లబ్ధిదారుని వరకు అందించే విధంగా నిబద్ధతగా కృషి చేయాలని ఆయన సంబంధిత అధికారులను సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతిరావు జిల్లా అధికారులు పాల్గొన్నారు జిల్లా అధికారులు కలెక్టర్కు పుస్తకాలు డిక్షనరీలు



పూల మొక్కలు బోకేలతో ఆయనకు ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు